# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 251 | ఆదివారం 24 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri





## నిఘా ముసుగులో చట్ట వ్యతిరేక పనులు

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలనాలు వెలుగులోకి
- ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు నేతృత్వంలో స్పై దందా
- ప్రతిపక్షనేతలతో పాటు వ్యాపారవేత్తల ఫోన్ల అక్రమ ట్యాపింగ్
- బ్లాక్‌మెయిల్‌కు దిగి వందల కోట్ల వసూళ్లు!!
- ట్యాపింగ్ టెక్నాలజీ కోసం రష్యా, ఇజ్రాయెల్‌లో పర్యటన
- ప్రణీత్‌రావుపై వేటుతో పరారీలో ప్రభాకర్‌రావు?

హైదరాబాద్

ప్రణీత్‌రావు విచారణతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలనాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారాలకు కర్త, కర్మ, క్రియ.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే అని దాదాపుగా నిర్ధారణ అయ్యింది. నిఘా ముసుగులో ప్రభాకర్ టీం చట్ట వ్యతిరేక పనులకు పాల్పడినట్లు తేలింది. ఇష్టానుసారం ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్‌లు చేయడమే కాకుండా.. పెద్ద ఎత్తున్న బ్లాక్ మెయిలింగ్ దందా నడిపి భారీగా సొమ్ములు -మిగతా3లో

# అడుగడుగునా నిఘా!




- రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు
- డబ్బు ప్రభావంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పలు జిల్లాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు
- వచ్చే పోయే వాహనాల్లో ఎలాంటి అనుమానంగా కనిపించినా ఆపి మరి జల్లెడ
- లెక్కలేని నగదు, పత్రాలు కనిపిస్తే వెంటనే స్వాధీనం

హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. డబ్బు ప్రభావంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పలు జిల్లాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. వచ్చే పోయే వాహనాల్లో ఎలాంటి అనుమానంగా కనిపించినా ఆపి మరి జల్లెడ పడుతున్నారు. లెక్కలేని నగదు, పత్రాలు కనిపిస్తే వెంటనే స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ శివారులో చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. కారులో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న 2 లక్షల 50 వేల ఒక వంద -మిగతా3లో



## నిధులుంటేనే పార్టీల మనుగడ

- ఎలక్టోరల్ బాండ్స్‌పై గడ్కరి వాదన
- "అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎలక్టోరల్ బాండ్స్‌కు సంబంధించిన చర్చలో నేను పాల్గొన్నాను
- వనరులు లేకుండా ఏపార్టీ కూడా మనుగడ సాగించలేదు
- కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలకు ప్రభుత్వాలే నిధులు ఇస్తాయి
- ఇండియాలో అలాంటి సిస్టమ్ లేదు
- రాజకీయ పార్టీలకు నేరుగా నిధులు అందాలన్నదే ఎలక్టోరల్ బాండ్స్ ప్రధాన ఉద్దేశం

## కవిత మేనల్లుడి చుట్టూ బిగుస్తోన్న ఉచ్చు

- ఢిల్లీ మద్యం కేసులో తెరపైకి మరో పేరు...
- కేసులో కీలకంగా వ్యవహరించిన మేక శరణ్?
- కవిత సమీప బంధువు మేక శరణ్ నివాసంలోనూ ఈడీ సోదాలు
- కవితను అరెస్ట్ చేసిన రోజు ఆమె ఇంట్లోనే ఉన్న మేక శరణ్
- అతని ఫోన్ సీజ్ చేసిన ఈడీ అధికారులు

ఢిల్లీ

దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కొత్త పేరు తెర పైకి వచ్చింది. అతనెవరో కాదు.. ఇప్పటికే అరెస్ట్ అయి ఈడీ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అత్యంత దగ్గరి బంధువు మేకా శరణ్. కవిత ఇంట్లో జరిగిన సోదాల్లో శరణ్ ఫోన్ లభ్యం అయింది. దీంతో సౌత్ గ్రూప్ లాబీ డబ్బు లావాదేవీల్లో శరణ్‌దే కీలక పాత్ర ఉన్నట్లు ఈడీ భావిస్తోంది. మేక శరణ్‌ను ఇదివరకే రెండుసార్లు ఈడీ విచారణకు పిలిచింది. -మిగతా3లో





## గుజరాత్‌లో బీజేపీకి బిగ్ షాక్..

- ఎన్నికల బరి నుంచి తప్పుకున్న ఎంపీ అభ్యర్థులు
- వడోదర లోక్‌సభ అభ్యర్థి రంజన్ భట్ ఎన్నికల్లో పోటీకి విముఖత
- ఆమె అభ్యర్థిత్వాన్ని సొంత బీజేపీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం
- ఎన్నికల బరి నుంచి తప్పుకున్న సబర్‌కాంత లోక్‌సభ ఎంపీ అభ్యర్థి భిఖాజీ ఠాకూర్
- వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు వెల్లడి

## మాటలతో పూట గడిపే ప్రయత్నం

- దమ్ముందా? అని ఆనాడు అడిగావ్ కదా రేవంత్ రెడ్డీ...
- ఆ దమ్ము చూపే అవకాశం ఇప్పుడు నీకే వచ్చింది: కిషన్ రెడ్డి
- ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కోరగలరా? అని ప్రశ్న
- కేజ్రీవాల్ అరెస్ట్‌ను కాంగ్రెస్ వాళ్లు ఖండిస్తున్నారని... కుంభకోణాల పార్టీ ఇలా చేయడంలో ఆశ్చర్యం లేదని ఎద్దేవా
- కూతురును అరెస్ట్ చేసినప్పుడు మాట్లాడని కేసీఆర్...
- కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిస్తున్నారు.. మర్మమేమిటో?: కిషన్ రెడ్డి ప్రశ్న
- కవిత అరెస్ట్‌కు... తెలంగాణకు, తెలంగాణ సెంటిమెంట్‌కు, తెలంగాణ ప్రజలకు, బీజేపీకి సంబంధం లేదన్న కిషన్ రెడ్డి
- కవితను దృష్టిలో పెట్టుకొని మద్యం కేసు దర్యాప్తు జరగలేదని వెల్లడి



హైదరాబాద్

రేవంత్ రెడ్డీ... కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరే దమ్ముందా? అని నీవు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అడిగావ్ కదా... ఇప్పుడు అమిత్ షా, కేంద్రం అవసరం లేదు... ఆ దమ్ము చూపే అవకాశం నీకే వచ్చింది... ఇప్పుడు మీరే సీబీఐ దర్యాప్తుని అడగాలని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కోరగలరా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతిపై విచారణ చేయాలనే చిత్తశుద్ధి ఉంటే వాటిని కోల్డ్ స్టోరేజీలో పెట్టవద్దని... వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన -మిగతా3లో

# 14 స్థానాల్లో గెలుపే లక్ష్యం

- లోక్‌సభ ఎన్నికల్లో మూడు స్థాయిల్లో నియమించనున్న కమిటీలను ఒకట్రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్టు గాంధీభవన్ వర్గాలు వెల్లడి
- లోక్‌సభ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి
- 14 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళిక.. పార్లమెంట్, అసెంబ్లీ, పోలింగ్ బూత్‌స్థాయిలో కమిటీలు
- బూత్ కమిటీల్లో కీలకంగా పనిచేసే వారికే ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యం
- అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమైన సీఎం రేవంత్

హైదరాబాద్:

లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. దీనికోసం మూడంచెల్లో సమన్వయం చేసుకునే విధంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయనుంది. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల వారీగా, పోలింగ్ బూత్‌స్థాయిలో ఈ కమిటీలను నియమించి, సమన్వయంతో ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్య నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయా లని, బాధ్యతలు పంచుకోవడంతో పాటు కార్యకర్త లకు వెన్నంటి నిలవాలని సూచించారు. గత ఎన్ని కల్లో విజయతీరాన్ని చేర్చిన మల్కాజిగిరి మోడ ల్‌ను రాష్ట్రమంతటా అనుసరించాలని నిర్దేశించారు. లోక్‌సభ ఎన్నికల్లో మూడు స్థాయిల్లో నియమించనున్న కమిటీలను ఒకట్రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్టు గాంధీభవన్ వర్గాలు వెల్లడించారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో ఏఐసీసీ పరిశీల కులతో పాటు ఆ నియోజకవర్గంలోని ముఖ్యనేత లు సభ్యులుగా ఉంటారు. ఆ సెగ్మెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో ఎమ్మెల్యే, -మిగతా3లో



# సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాల్సిందే



**ఢిల్లీ:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆప్ జాతీయ కన్వీనర్, సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం ఈడీ అరెస్ట్ చేసింది. ఢిల్లీ కోర్టు కేజ్రీవాల్‌ను ఆరు రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను ప్రతిపక్షాల 'ఇండియా కూటమి', కాంగ్రెస్ తీవ్రంగా ఖండించాయి. అయితే మహారాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత సంజయ్ నిరూపమ్ మాత్రం కేజ్రీవాల్‌కు మద్దతు తెలుపుతునే ఆయన సీఎం పదవిపై 'ఎక్స్'(ట్విటర్) వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ వెంటనే తన సీఎం పదవికి రాజీనామా చేయాలన్నారు. 'ఎల్‌కే అద్వానీ, మాధవరావు సింధియా, కమల్‌నాథ్‌లపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు.. వారు తమ పదవులకు రాజీనామా చేశారు. రైలు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ.. దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ సైతం తన పదవికి రాజీనామా చేశారు. భారత దేశం అంతటి గొప్ప సంప్రదాయాన్ని కలిగి ఉంది. జనవరిలో అరెస్ట్ అయిన హేమంత్‌సోరెన్‌పై కూడా అరెస్ట్‌కు ముందే తన సీఎం పదవి రాజీనామా చేశారు' అని సంజయ్ నిరూపమ్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిజం ఏంటో కోర్టు తేల్చుతుందని అన్నారు. ఒక సీఎంగా అవినీతి ఆరోపణలపై అరెస్ట్ చేయబడ్డారని.. అయినా తన పదవికి రాజీనామా చేయకపోవటం సరికాదన్నారు. ఇది ఎటువంటి నైతికత? అని ప్రశ్నించారు. పార్టీ స్థాపించబడి 11ఏళ్లు అవుతున్నా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) వ్యవహరిస్తున్న తీరు చాలా అనైతికమని విమర్శించారు. అవినీతి కేసులో ఇలా.. ఒక సీఎంగా అరెస్ట్ అయిన వ్యక్తి దేశంలో అరవింద్ కేజ్రీవాల్ మొదటివారు.

అరెస్ట్ అయినా కేజ్రీవాల్ సీఎంగా కొనసాగుతారని, కావాలంటే జైలు నుంచే ఆయన పారిపాలన కొనసాగిస్తారని ఆప్ నేతలు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత సంజయ్ నిరూపమ్ చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో గురువారం ఈడీ... సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో సుమారు రెండున్న గంటల పాటు విచారించి అనంతరం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన్ను శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా ఆరు రోజులు ఈడీ కస్టడీకి అప్పగించింది.

# నాడు డ్రగ్స్ మత్తు.. నేడు నకిలీ మందు చిచ్చు..
# ఎన్నికల వేళ 20కి చేరిన మరణాలు



లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో నకిలీ మద్యం మరణాలు పంజాబ్ నే కాదు.. యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. పంజాబ్ ( %ూబఅయిఖఎ% ) లోని సంగ్రూర్‌లో నకిలీ మద్యం ఘటనలో మృతుల సంఖ్య 20కి చేరింది. సంగ్రూర్ సమీపంలోని దిర్బా గుజ్రాన్ గ్రామంలో నకిలీ మద్యం సేవించడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనను సీరియస్ గా తీసుకున్న పోలీసులు ఐపీసీ, ఎక్సైజ్ చట్టం కింద హత్య కేసులు నమోదు చేశారు. అంతే కాకుండా పూర్తి స్థాయి విచారణకు జిల్లా యంత్రాంగం ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. నకిలీ మద్యం విక్రయించిన గుర్లాల్ సింగ్ తో సహా మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం మరో మహిళను అదుపులోకి తీసుకున్నారు. గుజ్రాన్, ఉపాలి, దండోలి గ్రామాల్లో 11 మంది మరణించగా శుక్రవారం సునమ్‌లో ఐదుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా శనివారం మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం మరో 11 మంది పాటియాలాలోని రాజింద్ర ఆస్పత్రిలో, ఆరుగురు సంగ్రూర్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. స్పాట్‌కు చేరుకున్న పోలీసులు 200 లీటర్ల ఇథనాల్, 156 మద్యం బాటిళ్లు, 130 కల్తీ మద్యం సీసాలు, లేబుల్ లేని నకిలీ మద్యం ఉన్న 80 సీసాలు, 4,500 ఖాళీ సీసాలు, బాట్లింగ్ మెషిన్ తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. ఘటన మొత్తం వ్యవహారాన్ని ప్రొఫెషనల్, శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరు ఓటర్లను ప్రలోభపెట్టి ఎన్నికల నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. బాధిత గ్రామాల్లో ఇంకా ఎవరికైనా ఆరోగ్యం క్షీణించి ఉన్నారేమోనని తెలుసుకోవడానికి సర్వేను కూడా నిర్వహిస్తున్నారు.

# గుజరాత్‌లో బీజేపీకి బిగ్ షాక్..



**గాంధీనగర్:** గుజరాత్‌లో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు పోటీకి విముఖత వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని వడోదర సెగ్మెంట్ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజన్ భట్‌ను బరిలోకి దింపగా.. తాజాగా ఆమె పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని రంజన్ భట్ ఎక్స్ (గతంలో ట్విటర్) ద్వారా వెల్లడించారు. ఆమె అభ్యర్థిత్వాన్ని బీజేపీలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రకటన, ప్రచారాలతో రాజకీయ పార్టీలు హోరెత్తిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఓవైపు పార్లమెంట్ ఎన్నికల్లో సీటు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతలు.. పార్టీ మారి, లేదా స్వతంత్రంగా బరిలోకి దిగేందుకు ప్రయత్నిస్తుంటే.. మరోవైపు కేంద్రంలోని అధికార బీజేపీకి చెందిన పలువురు ఎంపీ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇద్దరు లోక్ సభ అభ్యర్థులు పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. వివరాలు.. గుజరాత్‌కు చెందిన బీజేపీకి చెందిన మహిళా ఎంపీ లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వ్యక్తిగత కారణాలతో పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు శనివారం వెల్లడించారు. బీజేపీకి చెందిన రంజన్‌బెన్ ధనంజయ్ భట్ వడోదర నుంచి రెండు సార్లు ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. దీంతో మూడోసారి కూడా వడోదర నుంచి ఆమెనే అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది. అయితే వడోదర లోక్‌సభ స్థానం నుంచి భట్‌ను తిరిగి నామినేట్ చేయడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ బ్యానర్లు వెలిశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రంజన్‌బెన్ భట్ లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

రంజన్ భట్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే మరో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల రేసు నుంచి వైదొలిగారు. సబర్‌కాంత బీజేపీ అభ్యర్థి భిఖాజీ ఠాగూర్ కూడా వ్యక్తిగత కారణాలతో ఎంపీగా పోటీ నుంచి తప్పుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో ప్రకటించారు. అయితే అతని ఇంటి పేరు, కులంపై వివాదం చెలరేగడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా సబర్‌కాంత నుంచి రెండుసార్లు గెలుపొందిన దిప్‌సిన్ రాథోడ్‌ను కాదని భిఖాజీకి ఈసారి బీజేపీ టికెట్ ఇచ్చింది. ప్రస్తుతం ఆయన ఎంపీ పోటీ నుంచి తప్పుకున్నారు. ఇదిలా ఉండగా 543 లోక్‌సభ స్థానాలకు ఏడు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఓటింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పులు చోటు చేసుకున్నాయి. శనివారం భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తోంది. ఈ ఘటన బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో జరిగింది. ఘటనాస్థలి నుంచి భద్రతా దళాలు భారీ మొత్తంలో మందుగుండు సామాగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. కాగా, ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ముగ్గురు నక్సలైట్ల వివరాలను అధికారులు వెల్లడించలేదు. ఇదిలాఉంటే.. నాలుగు రోజుల క్రితం కూడా ఛత్తీస్‌గఢ్‌లోని చోటేతుంగాలి అటవీ ప్రాంతంలో కూడా ఎన్‌కౌంటర్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు.

# ఈ ఎన్నికల్లో బిర్యానీ రూ.150 అంతే..



లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థులు ఇష్టారాజ్యంగా ఖర్చు చేయడానికి వీల్లేదు. వారు ఖర్చు చేసే ప్రతి పైసాకు ఎన్నికల కమిషన్‌కు లెక్కలు చెప్పాల్సి ఉంటుంది. ప్రచార సమయంలో తమ మద్దతుదారులకు ఇప్పించే ఛాయ్, సమోసాలకు ఖర్చుపెట్టిన డబ్బుకు కూడా లెక్క చెప్పాల్సి ఉంటుంది. అభ్యర్థుల ఖర్చులపై నిఘా ఉంచేందుకు ప్రత్యేక బృందాలను ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపయోగించే 200కు పైగా వస్తువుల సవరించిన ధరల జాబితాను ఇటీవలి నోటిఫికేషన్‌లో ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. అభ్యర్థులు ఖర్చు పరిమితిని మించ కుండా చూసుకోవడానికి వీటిని ఎన్నికల ప్రకటిచింది. ఈసీకి సమర్పించే ఖర్చుల వివరాల్లో ఆయా వస్తువులు, ఆహార పదార్థాలకు ఎన్నికల కమిషన్ నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువగా చూపించేందుకు వీలుండదు. పార్లమెంటరీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితిని ఎలక్షన్ కమిషన్ ఈ సారి రూ.95 లక్షలకు పెంచింది. ఇది 2019 ఎన్నికల సమయంలో రూ. 70 లక్షలు ఉండేది. ఇందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు వినియోగించే వస్తువులు, సేవల ధరలను కూడా ఈసీ స్వల్పంగా పెంచింది. ధరల జాబితాను ఉపయోగించి అభ్యర్థులు చేసే ఖర్చులను జిల్లా ఎన్నికల అధికారి మూల్యాంకనం చేస్తారు. చెన్నై జిల్లా ఎన్నికల అధికారి జె.రాధాకృష్ణన్ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. టీ ధరను రూ.10 నుంచి రూ.15కి, కాఫీ ధరను రూ.15 నుంచి రూ.20కి పెంచారు. అయితే చికెన్ బిర్యానీ ప్యాకెట్ ధరను మాత్రం రూ. 2019తో పోలిస్తే రూ.180 నుంచి రూ.150కు తగ్గించారు. మరోవైపు మటన్ బిర్యానీ ప్యాకెట్ ధరలో మార్పు లేదు. అది రూ. 200గా ఉంది. టీషర్టులు, చీరల ధరలు కూడా పెంచలేదు. ప్రచారానికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొనే వారికి అందించే ఆహారం, వాహనాలు, ప్రచార కార్యాలయాలు, సమావేశాల కోసం అద్దెకు తీసుకున్న ఇతర ఫర్నిచర్, వేదిక అలంకరణ ఖర్చులు, కూలీల ఖర్చులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యానర్లు, పోస్టర్లు, కుర్చీలు వంటి వస్తువులతో సహా అనేక అంశాలు ఈ జాబితాలో ఉన్నాయి. జెండాలు, బాణాసంచా, పోస్టర్లు, దండలు, సాంస్కృతిక నృత్యాలతో సహా రాజకీయ నేతలకు స్వాగతం పలికేందుకు అయ్యే ఖర్చులు కూడా అభ్యర్థి ఖర్చుల్లోనే చేరుస్తారు.

## బీజేపీ మాస్టర్ ప్లాన్..



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా బీజేపీ మాస్టర్ ప్లాన్ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన పోటీ చేస్తున్న వయనాడ్ పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మైనారిటీ ముఖ్య నేత ఏపీ అబ్దుల్లాకుట్టిని పోటీకి దింపవచ్చునన్న ప్రచారం సాగుతోంది. ఇక్కడ ఎల్‌డీఎఫ్ నుంచి అన్నీ రాజా పోటీలో ఉన్నారు.

కేరళలో బీజేపీ 12 మంది అభ్యర్థుల జాబితాను ముందుగా ప్రకటించింది. దాని మిత్రపక్షమైన బీడీజేఎస్ కూడా నాలుగు స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ మినహా మూడు నియోజకవర్గాలైన కొల్లాం, ఎర్నాకుళం, అలత్తూర్‌లలో అభ్యర్థుల ఖరారు ఒకటి లేదా రెండు రోజుల్లో వెలువడుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ మూడు నియోజకవర్గాల్లో ఏదో ఒక చోట సీనియర్ నేత సందీప్ వారియర్‌ను బరిలోకి దించే అవకాశం ఉందని సమాచారం. వాయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మూడు ముస్లింలు అధికంగా ఉన్న మలప్పురం జిల్లా పరిధిలోకి వస్తాయి. దీంతో ఇక్కడ ఐయూఎంఎల్ గణనీయమైన ప్రాబల్యాన్ని కలిగి ఉంది. ఈ పరిస్థితిని అంచనా వేస్తోన్న బీజేపీ ఢిల్లీకి చెందిన యువమోర్చా నేత అనూప్ ఆంటోనీ పేరును కూడా పరిశీలిస్తోంది. అనూప్ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అంబలపుజ నుంచి పోటీ చేశారు. ఒకట్రెండు రోజుల్లో సమావేశం కానున్న పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. ఏపీ అబ్దుల్లాకుట్టి పూర్తి పేరు అరువన్‌పల్లి పుతియాపురక్కల్ అబ్దుల్లాకుట్టి. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఈయన కేరళ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. కేరళ రాష్ట్రంలోని కన్నూర్ లోక్ సభ నుంచి రెండు సార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. అలాగే కన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగానూ పనిచేశారు.

## నిధులుంటేనే పార్టీల మనుగడ



**అహ్మదాబాద్:** ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌ను ఒక "మంచి ఉద్దేశం"తోనే 2017లో కేంద్ర ప్రవేశ ప్రవేశపెట్టినట్టు బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. నిధులు లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదని చెప్పారు. ఈ స్కీమ్ చట్టవిరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. గాంధీనగర్ సమీపంలోని గిఫ్ట్ సిటీలో మీడియా హౌస్ నిర్వహించిన కార్యక్రమంలో గడ్కరి మాట్లాడుతూ, ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి తదుపరి ఆదేశాలు ఇచ్చినా అన్ని రాజకీయాల పార్టీలు కలిసి కూర్చుకుని దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

"అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎలక్టోరల్ బాండ్స్‌కు సంబంధించిన చర్చలో నేను పాల్గొన్నాను. వనరులు లేకుండా ఏపార్టీ కూడా మనుగడ సాగించలేదు. కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలకు ప్రభుత్వాలే నిధులు ఇస్తాయి. ఇండియాలో అలాంటి సిస్టమ్ లేదు. అందువల్ల రాజకీయ పార్టీలకు ఆర్థిక వనరుల కోసం ఈ సిస్టం (ఎలక్టోరల్ బాండ్స్) తెచ్చాం" అని గడ్కరి తెలిపారు.

రాజకీయ పార్టీలకు నేరుగా నిధులు అందాలన్నదే ఎలక్టోరల్ బాండ్స ప్రధాన ఉద్దేశమని, అధికార మార్పిడి జరిగితే సమస్యలు తలెత్తకుండా ఉండేందుతే విరాళాలు ఇచ్చిన వారి పేర్లు వెల్లడించడం లేదని అన్నారు. ఏదైనా మీడియా హౌస్ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తే అందుకు స్పాన్సరర్ అవసరమవుతారని, అలాగే రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకలాపాలు కొనసాగించాలంటే నిధులు అవసరమవుతాయని ఆయన పోలిక తెచ్చారు. నిధులు లేకుండా పార్టీలు ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తాయనే వాస్తవ విషయాన్ని గ్రహించాలన్నారు. అందుకోసమే పారదర్శకమైన ఎలక్టోరల్స్ బాండ్స స్కీమ్ తెచ్చామని అన్నారు. ఎలక్టోరల్ బాండ్స తెచ్చినప్పుడు తమ ఉద్దేశం మంచిదేనని వివరించారు. సుప్రీంకోర్టుకు ఏదైనా లోటుపాట్లు కనిపిస్తే వాటిని సవరించమని తమను కోరవచ్చని, దానిపై అన్ని పార్టీలతో కలిసికట్టుగా చర్చిస్తామని గడ్కరి అన్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్



**ఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై.. ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శనివారం హైకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ చేయడాన్ని సీఎం కేజ్రీవాల్ సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మార్చి 24 ఆదివారంలోపు తను దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసర విచారణ కోసం కేజ్రీవాల్ తరపు అడ్వకేట్ ప్రయత్నం చేస్తున్నారు. ఇక.. గురువారం ఈడీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. నిన్న శుక్రవారం అరవింద్ కేజ్రీవాల్‌ను కోర్టుకు హాజరుపరిచి.. ఈడీ పదిరోజుల కస్టడీకి కోరింది. దీంతో కోర్టు ఆరు రోజుల పాటు కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి అప్పగించిన విషయం తెలిసిందే. తాజాగా ఈడీ రిమాండ్‌ను కేజ్రీవాల్ హైకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఇవాళ కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ పిటిషన్ పై ఆదివారం నాడు హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రిమాండ్ ఆర్డర్ ను రద్దు చేయాలని విన్నవించారు. కేజ్రీవాల్ విడుదలకు అర్హమైన వ్యక్తి అని పిటిషన్ లో స్పష్టం చేశారు. ఈడీ అరెస్ట్ చేయకముందు కూడా కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అరెస్ట్ ను అడ్డుకోవాలని కోరారు. కానీ, కేజ్రీవాల్ అరెస్ట్ కు తాము మినహాయింపునివ్వలేమని ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఇప్పుడు, కేజ్రీవాల్ మరోసారి పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో, ఈసారి చీఫ్ జస్టిస్ బెంచ్ ఎలాంటి తీర్పు ఇస్తుందో చూడాలి.

# మాటలతో పూట గడిపే ప్రయత్నం

-మొదటి పేజి తరువాయి

మాటపై నిలబడాలన్నారు.
కేజ్రీవాల్ అరెస్ట్‌ను కాంగ్రెస్ వాళ్లు ఖండిస్తున్నారని... కానీ కుంభకోణాల పార్టీ ఇలా చేయడంలో ఆశ్చర్యం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని... కుంభకోణాలను వేరు చేసి చూడలేమన్నారు. కేసీఆర్ అవినీతిపై 100 రోజుల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారని.. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తనను సవాల్ చేశారని గుర్తు చేశారు. 'కిషన్ రెడ్డి నీకు దమ్ముందా? అమిత్ షా అపాయింట్‌మెంట్ ఇప్పించు.. కాళేశ్వరంపై నా వద్ద సాక్ష్యాలు ఉన్నాయ్.. సీబీఐ దర్యాప్తు చేస్తే బీఆర్ఎస్ అక్రమాలు నిరూపిస్తాను.. లేదంటే రాజకీయ సన్యాసం తీసుకుంటాను' అని నాడు రేవంత్ రెడ్డి సవాల్ చేశారని... ఇప్పుడు అధికారం ఆయన చేతిలోనే ఉందని గుర్తు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మేడిగడ్డ ప్రాజెక్టుపై ఏం చేశారు? అని ప్రశ్నించారు. కళ్లముందే ఇంత అవినీతి కనిపిస్తుంటే కాంగ్రెస్ ఏం చేస్తోంది? అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోరుతూ గతంలో కాంగ్రెస్... కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. అప్పుడే కేంద్ర జలశక్తి శాఖ సీబీఐ దర్యాప్తుకు అవకాశం లేదని వెంటనే కాంగ్రెస్‌కు లేఖ ద్వారా చెప్పిందని తెలిపారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినందున కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేసేందుకు అంగీకరించాలని సూచించారు. కాంగ్రెస్ కోరితే కేంద్రం 24 గంటల్లో మేడిగడ్డపై దర్యాప్తును ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు. వంద రోజులు పూర్తయ్యాక కాంగ్రెస్ పాలన చూస్తుంటే మాటలతో పూటగడిపే ప్రయత్నమే కనిపిస్తోందని ఆరోపించారు. గ్యారెంటీలపై, బీఆర్ఎస్ అవినీతిపై మాటలతో కాలం గడిపేస్తోందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములకు సంబంధించి బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గతంలో అవినీతి ఆరోపణలు గుప్పించిందని గుర్తు చేశారు. ఇప్పుడు వారు చేసిన సెటిల్మెంట్‌లను బయటకు తీసి వీరు మళ్లీ సెటిల్మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. కంపెనీలను, బిల్డర్లను, రియల్ ఎస్టేట్ కంపెనీలను, కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై దర్యాప్తుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు వారికి ఇచ్చారు కదా... ఇప్పుడు మాకూ ఇవ్వండి అని వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాహుల్



గాంధీ మనుషులు ఆర్జీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే అన్నారు. కుక్క తోక వంకర అన్నట్లు కాంగ్రెస్ మారదని... ఆ పార్టీ చరిత్రే అవినీతి అన్నారు.

కేజ్రీవాల్ అరెస్ట్‌ను అందరూ సమర్థిస్తున్నారని వ్యాఖ్య

తన కూతురు కవితను అరెస్ట్ చేసినప్పుడు కేసీఆర్ మాట్లాడలేదని... కానీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసినప్పుడు బ్లాక్ డే అంటున్నారని... దీని వెనుక మర్మం ఏమిటో చెప్పాలని తాను మాజీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏమిటో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చెప్పాలన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కవిత అరెస్ట్‌కు... తెలంగాణ రాజకీయాలకు, బీజేపీకి, తెలంగాణకు, తెలంగాణ సెంటిమెంట్‌కు ఏమాత్రం సంబంధం లేదని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంతో కలిసి చేసిన అవినీతికి సంబంధించి కవితను అరెస్ట్ చేశారన్నారు.
ఢిల్లీ మద్యం కేసులో కవిత పాత్ర ఉంది కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందన్నారు. కవితను దృష్టిలో పెట్టుకొని మద్యం కేసు దర్యాప్తు జరగలేదని వివరణ ఇచ్చారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వంలోని అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దర్యాప్తు జరిగిందని వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్ట్ చేసిన రోజును చీకటి రోజు అని కేసీఆర్ చెబుతుంటే గురివింద గింజ సామెత గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. మద్యం వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలు సంపాదించాలని ప్రయత్నించారన్నారు.

**కేసీఆర్‌కు సవాల్**

ముఖ్యమంత్రులు లిక్కర్ స్కాంకు పాల్పడితే బ్లాక్ డే అవుతుందా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణానికి... మా కుటుంబానికి సంబంధం లేదని... కేజ్రీవాల్‌కు, ఆ ప్రభుత్వానికి కూడా ఈ కుంభకోణంతో సంబంధం లేదని మాజీ సీఎం కేసీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. తాను కేసీఆర్‌కు సవాల్ చేస్తున్నానని... మద్యం వ్యవహారంలో ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతికి పాల్పడింది... వందల కోట్లు చేతులు మారాయి... దీనిని నేను ఆధారాలతో నిరూపిస్తాను... కేసీఆర్ కాదని నిరూపించగలరా? అని వ్యాఖ్యానించారు. అమరవీరుల స్థూపం వద్దకు వస్తావా? ప్రెస్ క్లబ్ వద్దకు వస్తావా? చెప్పాలని సవాల్ చేశారు. అయినా మద్యం అంశంపై అమరవీరుల స్థూపం వద్ద చర్చించడం తమకు ఇష్టం లేదన్నారు.
మరి కేసీఆర్ వచ్చి కేజ్రీవాల్ తప్పు లేదు... ఆమ్ ఆద్మీ పార్టీ పొరపాటు లేదని చెప్పగలరా? అని నిలదీశారు.

కేజ్రీవాల్ అరెస్ట్‌ను అందరూ సమర్థిస్తున్నారు

బీరు, బ్రాండీ వ్యాపారం చేస్తే... ఆ వ్యాపారంలో అక్రమాలకు పాల్పడితే... ప్రజాధనం దోపిడీ చేస్తే... అందుకు అరెస్ట్ చేస్తే... అక్రమం ఎలా అవుతుందో చెప్పాలన్నారు. తెలంగాణలో దోచుకున్నట్లు ఢిల్లీలో దోచుకోవాలని భావించారని ఆరోపించారు. బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు సానుభూతికోసం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కానీ సామాన్య ప్రజలు, విజ్ఞులు, మేధావులు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టును అందరూ సమర్థిస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందని పలికారని... మద్యం అక్రమాలు చూస్తే అది నిజమే అనిపిస్తోందన్నారు. ఇక్కడ కేసీఆర్ ఆచరిస్తే కేజ్రీవాల్ అనుసరించారని ఎద్దేవా చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కవిత చేసిన కుట్రలకు బీజేపీని విమర్శించడం సరికాదన్నారు. ఢిల్లీ మద్యం కేసులో తన కుటుంబ సభ్యులకు భాగస్వామ్యం లేదని కేసీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఈ కేసులో పలువురు నిందితులు అప్రూవర్‌గా మారినట్లు చెప్పారు. ఢిల్లీలో తీగలాగితే హైదరాబాద్‌లో డొంక కదిలిందన్నారు.

# నిఘా ముసుగులో చట్ట వ్యతిరేక పనులు

-మొదటి పేజి తరువాయి

వసూలు చేసినట్లు తెలుస్తోంది.
గత అధికార పార్టీతో అంటకాగిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు.. 2018 నుంచి ప్రతిపక్ష నేతల ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేపిస్తూ వచ్చారు. నల్లగొండ ఎస్పీగా ఉన్న టైంలో తనకు నమ్మకంగా ఉన్న కొందరు అధికారులతో ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకున్నారాయన. ప్రధానంగా స్పై పోలీసుల ముఠాలో.. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నలను కీలక సభ్యులుగా చేర్చారు. మరికొందరు పోలీసుల హస్తం కూడా ఉన్నట్లు తేలింది. ఇక.. ట్యాపింగ్, ఇతర నిఘా పరికరాలపై అధ్యయనం కోసం ఇజ్రాయెల్, రష్యాలో సైతం పర్యటించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రభాకర్ టీంకు రవి పాల్ సాంకేతిక సహకారం అందించారు. రవిపాల్ సూచన మేరకే సూట్‌కేసులో పట్టే పరికరంతో ఆనాటి ప్రతిపక్ష నేత ఇళ్ల వద్ద ఎస్ఐబీ టీం మాటు వేసేది. ట్యాపింగ్ ఎంత పక్కాగా జరిగేదంటే.. కేంద్రానికి సమాచారం ఇవ్వకుండా ఉండేందుకు నిబంధనల కన్నా తక్కువ సమయంతో ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించిందా బృందం. మరోవైపు నాటి విపక్ష నేతలే




కాకుండా.. వ్యాపారస్తులను సైతం ప్రభాకర్ బృందం టార్గెట్ చేసింది. సుమారు 30 మందికిపైగా వ్యాపారుల ఫోన్లపై నిఘా వేసి.. అక్రమంగా ఫోన్ల ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్‌కి సైతం చేసినట్లు తెలుస్తోంది. అలా.. రూ. 500-600 కోట్ల దాకా వసూలు చేసినట్లు వెల్లడైంది. అందుకే ఆయా మాజీ అధికారుల ఆస్తులకు సంబంధించిన వివరాలను సైతం సేకరించే దిశగా తాజా సోదాలు జరిగినట్లు సమాచారం.

**ప్రణీత్‌పై వేటుతో అప్రమత్తమై..**

ప్రభాకర్‌రావు తెలంగాణ ఏర్పడ్డాక సీసీఎస్ డీసీపీగా పని చేశారు. 2020లో ఇంటెలిజెన్స్ ఐజీగా పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత అప్పటి ప్రభుత్వం ఓఎస్డీలో బాధ్యతలు అప్పగించింది. గతేడాది ప్రభుత్వం మారాక ఓడీఎస్ పోస్టుకు ప్రభాకర్ రాజీనామా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎస్ఐబీలో డీఎస్పీగా పని చేసిన ప్రణీత్‌రావుపై వేటు పడింది. ప్రణీత్‌రావు ప్రభాకర్‌రావుకు బంధువు కూడా. వెంటనే ప్రభాకర్‌రావు అప్రమత్తం అయ్యారు. కుటుంబంతో విహరయాత్ర పేరుతో హైదరాబాద్ దాటారు. అటు నుంచి అటే ఆయన అమెరికా పరారైనట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు నుంచి రాబట్టిన వివరాల ఆధారంగా.. ప్రభాకర్‌రావు విషయంలోనూ దర్యాప్తు సంస్థ ఓ నిర్ణయం తీసుకునేలా కనిపిస్తోంది.

# అడుగడుగునా నిఘా!

-మొదటి పేజి తరువాయి

రూపాయలను పోలీసులు సీజ్ చేస్తున్నారు. నల్గొండ జిల్లాలోని డిండి చెక్ పోస్టు వద్ద కూడా వాహన తనిఖీలు చేసిన పోలీసులు సరైన పత్రాలు లేని రూ.2.44 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. సూర్యాపేటలో కూడా తిరుమలగిరి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేయగా.. సరైన పత్రాలు లేని రూ. 2.51 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండలోని నార్కట్‌పల్లిలో వాహన తనిఖీల్లో సరైన పత్రాలు లేని రూ.10 లక్షలు స్వాధీనం చేసుకున్నారుమిర్యాలగూడ రైల్వే స్టేషన్లో ఐదు కేజీల వెండి పట్టుకున్నారు. సరైన పత్రాలు లేని ప్రయాణికుడి నుంచి 5 కేజీల వెండిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొమురం భీం జిల్లాలో జైనూర్ మండలం జనగాం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ముగ్గురు వేరువేరు వ్యక్తుల నుంచి రూ.2,45,000 నగదు సీజ్ చేశారు. వాహనాల తనిఖీల్లో హవాలా డబ్బు గుట్టు రట్టు చేశారు పోలీసులు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్‌లో భారీగా హవాలా డబ్బును స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఎస్ఓటీ టీమ్ రూ. 17.40 లక్షలు సీజ్ చేశారు. మోటర్ సైకిల్‌పై తరలిస్తున్న నగదును పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన అనంతరం కేసు నమోదు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బేగంబజార్ టాస్క్ పోర్స్ అండ్ బేగంబజార్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలు తనిఖీల్లో ఒక వాహనంలో 30 లక్షలు పట్టుబడ్డాయి. ఆ డబ్బుకు ఎలాంటి పత్రాలు లేని కారణంగా బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

# మహిళలకు అరచేతిలో ఆయుధం..

**మహిళలు ఒంటరింగ ప్రయాణిస్తున్న సమయంలో ఎవరైనా ఆకతాయిల నుంచి ఇబ్బందులు ఎదురైతే ఈ యాప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చు**

**'ట్రావెల్ సేఫ్' పేరుతో తీసుకొచ్చిన యాప్ సహాయంతో ఆపద సమయాల్లో మహిళలకు రక్షణ కవచంలా ఈ యాప్**

మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ భద్రత విభాగం కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ట్రావెల్ సేఫ్' పేరుతో తీసుకొచ్చిన యాప్ సహాయంతో ఆపద సమయాల్లో మహిళలకు రక్షణ కవచంలా ఈ యాప్ ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. మహిళలు ఒంటరింగ ప్రయాణిస్తున్న సమయంలో ఎవరైనా ఆకతాయిల నుంచి ఇబ్బందులు ఎదురైతే ఈ యాప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చు.
యాప్ ద్వారా తమ సమస్యను తెలియజేస్తే చాలు వెంటనే వ్యక్తి లొకేషన్ ఆధారంగా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు మెసేజ్ వెళ్తుంది. దీంతో అలర్ట్ అయ్యే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటారు. మెసేజ్ వచ్చిన కేవలం 5 నిమిషాల్లోనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా ఈ యాప్‌ను డిజైన్ చేశారు. ఒకవేళ లొకేషన్‌లో ఏమాత్రం మార్పు వచ్చినా వెంటనే డికెట్ట్ చేసే టెక్నాలజీని ఈ యాప్‌లో తీసుకొచ్చారు. ఈ యాప్‌ను యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
టీసేఫ్ యాప్‌ను డౌనల్‌లోడ్ చేసుకున్న తర్వాత ఫోన్ నెంబర్‌తో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అనంతరం ఇతర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. అనంతరం యాప్‌లో మీ పుట్టిన తేదీ,



ఈమెయిల్ ఐడీ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఇక మీరు ప్రయాణిస్తున్న వివరాలను యాప్‌లో ఎంటర్ చేస్తే చాలు ఆ వివరాలన్నీ పోలీసుల నిఘాలోకి వెళ్లిపోతాయి.
ఇక ఈ యాప్‌ను ఉపయోగిస్తున్న యూజర్లు.. రాష్ట్ర సరిహద్దు దాటినా, ఎక్కువ సమయం ఒకేచోట ఆగినా, ప్రయాణ మార్గం మారినా వెంటనే క్రంటోల్ రూమ్‌కు కాల్ వెళ్తుంది. ఒకవేళ మీరు కాల్‌కు స్పందించకపోతే నిమిషాల వ్యవధిలోనే పోలీసులు మీరున్న ప్రదేశానికి వస్తారు. ఇందుకోసం గాను ఎమర్జెన్సీ రెస్పాన్స్ వెహికిల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 791 పాట్రోల్ కార్లు, 1085 టూ వీలర్ బైక్‌లను ఉపయోగిసత్‌ఉన్నారు.

## రేవంత్‌రెడ్డిపై వీహెచ్ షాకింగ్ కామెంట్స్




**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి.. నీస్థాయిని నీవు తగ్గించుకుంటున్నావ్ అంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంత రావు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన వీహెచ్.. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ని గెలిపించారు. అలాంటప్పుడు ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఎలా తీసుకుంటారు?. వారిని పార్టీలోకి తీసుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నేతలకు అన్యాయం చేయొద్దు. రేవంత్ రెడ్డి వెళ్లి బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఆహ్వానించడం సరికాదు. ఆయన తన స్థాయిని తాను తగ్గించుకుంటున్నారు." అంటూ ధ్వజమెత్తారు.
రేవంత్ రెడ్డిని తాను కలిసి ఇవన్నీ చెబుతామంటే తనకు సమయం ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయాంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు మనం అధికారంలో ఉన్నామని చెప్పి వాళ్లు మన వైపు వస్తున్నారు. కాంగ్రెస్ కేడర్‌కు న్యాయం చేయకుండా మన వారిపై కేసులు పెట్టిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం సరికాదు. బీఆర్ఎస్ హయాంలో తాము ఎక్కడకు వెళ్లినా కేసులు పెట్టారు. ఎప్పుడూ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. వీటిని ఎత్తివేయాలి. రేవంత్ రెడ్డి ఒకవైపు కాకుండా రెండువైపుల వినాలి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం జరగవద్దనేది తన ఉద్దేశ్యమని వీహెచ్ అన్నారు.

## 14 స్థానాల్లో గెలుపే లక్ష్యం

-మొదటి పేజి తరువాయి

లేదంటే నియోజకవర్గ ఇన్‌చార్జ్, మండలాల వారీగా ముఖ్యనేతలు ఉంటారు. ఇక, పోలింగ్‌బూత్ స్థాయిలో నియమించే కమిటీల్లో ప్రతి బూత్ నుంచి ఐదుగురు చురుకైన కార్యకర్తలకు అవకాశం కల్పిస్తారు. ఈ కమిటీ సభ్యులకే ఓట్లు వేయించే బాధ్యత కూడా అప్పగి స్తారు. ప్రతి బూత్‌లో వచ్చే ఓట్లను బూత్ కమిటీ సభ్యుల పనితీరుకు ప్రాతిపదికగా తీసుకొని త్వర లో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికి ప్రాధాన్యం ఇస్తారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక పర్య వేక్షణ బాధ్యతలను ఈ ఇందిరమ్మ కమిటీలకే అప్ప గిస్తారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బూత్‌స్థాయిలో నియమించే ఐదుగురు సభ్యుల పనితీరు కీలకం కానుంది.

**సన్నాహక సమావేశాలు**

లోక్‌సభ ఎన్నికలకు సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సమావేశాలు వచ్చే వారంలో ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో ఆయా పార్ల మెంట్ నియోజక వర్గాలకు ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రులతోపాటు అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొంటారు. ఈ సమావేశాల్లోనే పార్లమెంట్ స్థాయిలో అనుసరించాల్సిన ఎన్నికల వ్యూ హం నిర్ణయిస్తారు.

## కవిత మేనల్లుడి చుట్టూ బిగుస్తోన్న ఉచ్చు



-మొదటి పేజి తరువాయి

కానీ అతను హాజరుకాలేదు. సౌత్ లాబీ లావాదేవీల్లో అతను కీలకపాత్ర పోషించినట్లుగా ఈడీ అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ముడుపుల చెల్లింపుల వ్యవహారంలో బంధువుల పాత్రపై కూడా ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. షెల్ కంపెనీల ద్వారా లావాదేవీలు జరిపినట్లుగా ఈడీ గుర్తించింది. ఈరోజు మొత్తం ఏడుగురు ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత మేనల్లుడు మేకా శరణ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. మేకా శరణ్‌ను ప్రశ్నించేందుకు పిలిస్తే రావడం లేదని ఈడీ చెబుతోంది. ఏడు రోజుల కవిత విచారణకు సంబంధించి పలు కీలక వివరాలను రిమాండ్ పిటిషన్‌లో వెల్లడించింది. 'ఏడు రోజుల రిమాండ్‌లో కవిత.. నాలుగు స్టేట్మెంట్లపై ప్రధానంగా ప్రశ్నించాం. ఫోన్‌లోని డేటా ఎందుకు డిలీట్ చేశారని అడిగాము. ఆదాయపు పన్ను వివరాలు, బంధువుల వ్యాపారాల వివరాలు అడిగాం. మేకా శరన్ వివరాలు అడిగితే 'నాకు తెలియదు'అని కవిత చెప్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో సంపాదించిన అక్రమ సొమ్మును కవిత బంధువు మేక శరణ్ బదిలీ చేశారు. ఇండోస్పిరిట్ ద్వారా ఈ అక్రమ సొమ్ము సంపాదించారు. కవిత, మాగుంట శ్రీనివాస్ రెడ్డి, సమీర్ మహేంద్ర కలిసి కుట్రపన్ని ఇండో స్పిరిట్ ద్వారా అక్రమ సొమ్ము లావాదేవీలు చేశారు. మేకా శరన్ ఈడీ ముందు హాజరు కావాలని ఫోన్ చేస్తే సహకరించడం లేదు. అందుకే ఆయన ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి.

## కవిత అరెస్ట్‌పై కేఏ పాల్ ఆసక్తికర కామెంట్స్



**నల్లగొండ:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్ట్ అవుతుందని ముందే చెప్పాను అంటూ కామెంట్స్ చేశారు ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ పాల్. అలాగే, కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేసిన రోజునే ప్రజలు బాగుపడారని పాల్ చెప్పుకొచ్చారు. కాగా, కేఏ పాల్ శనివారం నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను చాలా సార్లు కలిశారు. తెలంగాణ ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉంది. కేబినెట్‌లో నీటిపారుదల శాఖ మంత్రిని మార్చాలని నేను ఎప్పుడో చెప్పాను. కోమటిరెడ్డి వెంకట రెడ్డి చాలా మాటలు చెబుతున్నాడు. రైతుబంధు డబ్బులు ఐదువేల కోట్లు ఎటుపోయాయి. వెయ్యి కోట్లకు రేవంత్ రెడ్డి అమ్ముడుపోయాడు. తెలంగాణ ఏడు లక్షల కోట్ల అప్పుల్లో కురుకుపోయింది. కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేసిన రోజున ప్రజలు బాగుపడుతారు. రేవంత్ గురువు చంద్రబాబు చెప్తే తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తాను. లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ నుంచి ప్రజాశాంతి పార్టీలో పోటీలో ఉంటుంది' అంటూ కామెంట్స్ చేశారు.

## సంపాదకీయం

# మానవాళికి శాపంగా వాతావరణం

ప్రకృతి తన సహజమైన నీరు, ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్, చక్రీయ విధానాలతో పర్యావరణంలో సామరస్యతనేర్పుతూ మొదట్లో మానవుడు తన చర్యల ద్వారా పర్యావరణానికి ఏ ఇబ్బంది కలుగని విధంగా జీవించాడు. కాని కాలక్రమేణా మన జీవన శైలిని మార్చుకునే క్రమంలో ప్రకృతి నిర్వహిస్తున్న సమతా స్థితికి ఆటంకాలు కలిగిస్తున్నాడు. తన ఆశలు, అవసరాలు తీర్చుకుని వాటి కోసం ప్రకృతిలోని సహజ వనరులను విపరీతంగా వాడుకోవడం మొదలు పెట్టి తన మనుగడకే ప్రమాదం కొనితెచ్చుకుంటున్నాడు. వాతావరణం అంటే భూమి చుట్టూ పరివేష్టితమై ఉండే వాయు పొరను వాతావరణం అంటారు. సూర్యుని నుంచి వచ్చే విద్యుత్ అయస్కాంత కిరణంలో కొంత భాగాన్ని ఇది శోషించుకుని వికిరణాలను ప్రసారం చేస్తుంది. భూమిపై ఉష్ణ సమతుల్యాన్ని కాపాడడంలో ఇది ముఖ్యపాత్ర వహిస్తుంది. గాలిలోకి ఆక్సిజన్, నైట్రోజన్‌లు మానవుని కార్యాకలాపాల వల్ల భంగం కలుగుతూ సమతుల్య వ్యవస్థ దెబ్బతిని చాలా అనర్థాలకు దారి తీస్తుంది. జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. మానవుడు ప్రకృతిలో లభ్యమయ్యే ఎన్నో పదార్థాలను కృత్రిమంగా తయారు చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఎన్నో పరిశ్రమలు స్థాపిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడు. ఇలా ఎన్నో సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యాకలాపాలతో ఎన్నో వ్యర్థ పదార్థాలు పర్యావరణంలోకి వచ్చి దాన్ని భయంకరంగా కలుషితం చేస్తున్నాయి. దీంతో కాలుష్యం భూగోళ ప్రక్రియగా మారింది. కాలుష్యానికి కారణాలు జనాభా పెరుగుదల, పట్టణాభివృద్ధి, అడవుల నరికివేత, ఇంధన దహనం మొదలైనవి కాలుష్యానికి కారణాలు. దుమ్ము, వాయువు, తేమ, వాసన, పొగ, పొగమంచు, ఆవిరులు వంటి మలినాలు మనుషులకు, మొక్కలకు, ఆస్తులకు నష్టం కలిగించే మోతాదులో వాతావరణంలోని దారిలో ఉంటే దాన్ని వాయు కాలుష్యం అంటారు. ఇది గాలిలోని సమతుల్యాన్ని దెబ్బతీసే జీవరాశులపై దుష్ప్రభావాలను చూపుతుంది. గాలిలో ఉండే కార్బన్ డైయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫరాక్సైడ్, ఓజోన్, క్లోరోఫ్లోర్ కార్బన్, హైడ్రోకార్బన్, మోగ్ లోహాలు, దూళీ వంటి కాలుష్య కారకాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుంది. కాలుష్య ప్రభావం వాతావరణం కాలుష్యం తీవ్ర ప్రభావాలను చూపుతూ మానవుని మనుగడనే ప్రశ్నిస్తున్న రోజులివి. కార్బన్ డై ఆక్సైడ్ వల్ల దృష్టి కోల్పోవడం, తలనొప్పి, అలసట, స్పృహ కోల్పోవడం చివరకు మరణం సంభవించవచ్చు. నైట్రోజన్ ఆక్సైడ్ వల్ల పళ్లు ఎర్రగా మారుట, శ్వాసకోశ సంబంధ వ్యాధులు కలుగుట, కిరణ జన్య సంయోగక్రియ వేగం తగ్గి ఆకులు నాశనం అగుట, మానవ జీవకణాలకు, లోహాలకు హాని కలిగించుట, సల్ఫరాక్సైడ్ వల్ల నైట్రోజన్ ఆక్సైడ్‌లతో కలిసి వర్షపు నీటితో వర్షాల రూపంలో భూమిని చేరుతుంది. దీంతో పురాతన కట్టడాలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. క్లోరోఫ్లోర్ కార్బన్ వల్ల పరిశ్రమలకు వరాలు, కాని పర్యావరణానికి శాపాలు అన్ని చెప్పవచ్చు. వీటితో త్రిమాణులుగా పిలుస్తారు. చవకగా ఉండటం సులువుగా ఉపయోగించడం వల్ల శీతలీకరణ సామగ్రిలో రాలుతున్నాయి. కాని ఇది చెడిపోతే వాతావరణంపై తీవ్ర ప్రభావాన్ని చూపి ఓజోన్ పొరను విచ్ఛిత్తి చెందిస్తాయి. దీంతో సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమిపై ప్రసారం చెందడంతో చర్మ క్యాన్సర్, దృష్టిలోపం మరణం సంభవించును. స్మోగ్ వల్ల శిలాజ ఇంధనాల దహనం వల్ల వెలువడే వాయువు వాతావరణంలో స్మోగ్‌గా మారుతుంది. దీనిలో ప్రధానంగా ఓజన్ ఎన్‌వొ, హెచ్‌సిహెచ్‌వొ, పిఎఎన్‌లు తీవ్ర ప్రభావాలను చూపుతుంది. గొంతులో దురద, తల, చాతినొప్పి, శ్వాసకోశ వ్యాధులు సంభవించును. గ్రీన్ హౌస్ వాయువు వాతావరణంలోని కార్బన్ డైయాక్సైడ్, హైడ్రోజన్ ఆక్సైడ్, ఇథేన్, ఓజోన్ మొదలైన వాయువు భూగోళం వేడెక్కడానికి కారణమవుతున్నాయి. ఈ వాయువుగా పరిమాణం ఎంత ఎక్కువైతే భూమి అంత ఎక్కువగా వేడెక్కుతుంది. హిమానీ నదాలు కరిగి సముద్ర మట్టం పెరుగుతుంది. తద్వారా సముద్ర తీర ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంది. అకాల వర్షాలు, తుపాన్లు, ఉప్పెనలు రావచ్చు. వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించవచ్చు. మానువుని మనుగడను శాసిస్తున్న వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా మానవుడు కళ్లు తెరవకుంటే శాశ్వతంగా కళు మూయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో అగ్రదేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు కాలుష్య నివారణకు నడుం బిగించాయి. వీటిలో శీతలీకరణ సామగ్రిలో ఉపయోగించి త్రీమాణుల స్థానంలో క్లోరోనైట్రో కోర్బన్‌లు వాడేందుకు చర్యలు తీసుకోవాలి. కార్బన్ డైయాక్సడ్‌లను శాసించుకునే మొక్కలు, చెట్లు పెంచాలి. అడవుల నరికివేత ఆపివేయాలి. దీంతో గ్రీన్ హౌస్ వాయువులు భూమిపైకి చేరకుండా నిరోధించవచ్చు. పారిశ్రామిక వ్యర్థ పదార్థాలను శుద్ధిచేసి వదిలి వేయాలి. జనాభా పెరుగుదలను నియంత్రించడం, వ్యర్థ పదార్థాల నిర్వహణ లాంటి చర్యలు చేపట్టినట్లయితే కాలుష్యాన్ని నివారించవచ్చు. వాతావరణ కాలుష్యం నివారణ అందరి బాధ్యత. స్వచ్ఛమైన గాలిని నీరును పొందేందుకు అందరూ కృషి చేయాలి. అడవుల నరికివేత ఆపడమే కాకుండా చెట్లను పెంచాలి. శిలాజ ఇంధనాల దహనాన్ని ఆపాలి. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు తమ బాధ్యతలను సరిగా నిర్వహించాలి. సామాన్యునికి వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే స్వచ్ఛమైన వాతావరణం దినోత్సవాన్ని జరుపుకోవచ్చు.


# రుతు సంబంధమైన పర్వం 'హోళి'



పండగల ప్రాదుర్భావానికి మూడు ముఖ్య కారణాలుగా కనిపిస్తాయి. ఒకటి మహాపురుషుల జన్మదినాలు. రెండవది గొప్ప సంఘటనలకు స్మృతి చిహ్నాలుగా జరుపుకునేవి. మూడవది రుతువులను బట్టి నిర్వర్తించుకునేవి. హోళి రుతు సంబంధ పర్వం. ప్రత్యేకించి వసంత రుతువుకు సంబంధించిన పండగ. మాఘమాసపు కృష్ణపక్ష పంచమి అంటే వసంత పంచమి దినాలకే, వసంత రుతువు లక్షణాలు పొడసూపుతాయి. కాగా ఫాల్గుణ పూర్ణిమ నాటికి అవి మరింత ప్రస్ఫుటమవుతాయి. రాగి రంగుతో చిగుళ్ళు, ఆకుపచ్చ రంగుతో పత్రాలు పలు రంగులతో పూలు దర్శనమిచ్చే సమయం. తొలకరి పంటలన్నీ ఇంటికి చేరి, పునాస పంటలన్నీ పంట ముఖాల పసిమితో ఉండే కాలమిది. ఇలా వర్ణోన్మీలనం ఈనాటి రంగులీలకు ప్రాతిపదికగా మారింది. హోళి పండగను హిందూ దేశంలో వివిధ ప్రాంతాలలో, వివిధ రకాలుగా జరుపుకోవడం కద్దు. హోలీ పండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లో కూడా వైభవంగా జరుపు కుంటారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. బృందా వనంలో శ్రీకృష్ణుడు గొల్లపడుచు లతో వినోదించిన పూజకు, ఈ పండగకు కొన్ని చోట్ల సంబంధం ఉంది. బాలకృష్ణుని ఊయలలో పరుండచేసి, బుక్కా, గులాల్, ఎర్రపాడి చల్లి పూవులు వేసి, పూజ చేస్తారు. దీనిని డోల జాతరగా పిలుస్తారు. 'డోల' అంటే 'ఊయల', ఫాల్గుణ పూర్ణిమ వసంత సంబంధం. కొందరు ఔత్తరాహికులకు ఫాల్గుణ పౌర్ణమి కడచిన మరుసటి దినం సంవత్సరాది. దక్షిణాపథ వాసులైన కర్నాటక, మహారాష్ట్ర తెలుగు జాతీయులకు మరోపక్షంలో చైత్ర మాసాది ఉగాది. సూర్యుడు మేష రాశిలో ప్రవేశించే దినం తమిళుల వత్సరాది. ఇవన్నీ వసంతరుతు ప్రారంభం లోనే కావడం గమనార్హం. ఫాల్గుణ పౌర్ణమి దినమంతా ఉత్సవ దినమే. రంగులు కలిపిన నీళ్ళు ఒకరిపై ఒకరు చల్లు కుంటారు. ఇలా నీళ్ళు చల్లుకునే క్రీడనే వసంతోత్సవం అంటారు. వసంత కాలంలో వాతావరణం మెలమెల్లగా మారతూ, వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలడం కారణంగా, వాటి నివారణ,. ఉపశమనానికి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని పెద్దలు చెప్పేవారు.

పూర్వకాలంలో మోదుగు పువ్వులు తెచ్చి రోట్లో పోసి దంచి, నీళ్ళతో కలిపి చల్లుకునే వారని జానపద పాటల ద్వారా గ్రహింప వీలగు తున్నది. మోదుగు పువ్వును దంచి శీతల కషాయం చేసి, చల్లు కోవడం వైద్య ప్రక్రియలో భాగమై, ఆరోగ్య వర్ధక మవుతుంది. మోదుగను సంస్కృతంలో 'పలాశ' అంటారు. బ్రహ్మచర్య వ్రత దీక్షితుడైన ఉపవీతుడైన వటునకు దండధారణ, పలాశ వృక్ష ఛాయలో ఉపనయన కార్యకలాపం, పలాశ పత్రాలతో కుట్టిన విస్తట్లో భోజనం ఆచరణగా ఉంది. వసంత కాలంలో ఎటువంటి వారికైనా కామోద్దీపనం కలగడం సహజం. కామాన్ని అదుపులో ఉంచుకొనుటకు మోదుగ ఆమోఘ సాధనం. ఉద్రేకాన్ని అణిచే ఉచిత వైద్య ప్రకియ ఇది. ఏప్రిల్ 1వ తేదీ క్రైస్తవుల "ఆల్ ఫూల్స్ డే"కు భారత దేశ హోలీ వేడుకలకు పోలిక లున్నాయి. ఇది వసంతోత్సవం, గ్రామీణ క్రీడలు, ప్రేమ కలాపాలకు సంబంధించింది. యూరోపియన్ల అల్లరి చిల్లరి చేష్టలకు, హిందువుల బుక్కా, గులాల్, రంగునీళ్ళు చల్లుకోవడం, చిమ్ముకోవడం, వేళాకోశాలు చేసు కోవడాలకు దగ్గరి పోలికలు ఉన్నాయి. వేళాకోళాలు, ఆనందంలో మునిగి తేలడాలు అతిశయంగా ప్రదర్శితం అవుతూ, యువత ఇంటింటికీ తిరిగి పండగ ఖర్చులకు మామూళ్ళు దండుకునే కార్యక్రమం ఎక్కడా చూసినా దర్శనమిస్తున్నది.

# క్షయ రహిత భారతాన్ని నిర్మించలేమా!



24 మార్చి 1882న 'డా: రాబర్ట్ కోచ్' అనే శాస్త్రజ్ఞుడు క్షయవ్యాధికి (ట్యుబర్క్యులోసిస్, టిబి)కి 'మైకోబాక్టీరియమ్ ట్యుబర్క్యులోసిస్', 'మై. బాసిల్లస్' బ్యాక్టీరియా కారణమని తొలిసారి ప్రపంచ మానవాళికి ప్రకటించడం జరిగింది. ఈ విప్లవాత్మక ఆవిష్కరణ ఫలితంగా 'ట్యుబర్క్యులోసిస్ లేదా టిబి'ని శ్వాసకోశ (ఊపిరితిత్తుల) వ్యాధిగా గుర్తించడంతో పాటు చికిత్సలో కూడా ముందడుగు వేయుటలో సఫలత సాధించారు. ప్రపంచవ్యాప్తంగా రోజుకు 4000 మంది టిబి వ్యాధితో మరణించడం, 28,000 మంది దిగువ, అల్పాదాయ వర్గాల రోగులు క్షయరోగం సోకి బాధ పడుతుండడం జరుగుతోంది. 2000ల సంవత్సరం తరువాత ప్రతి ఏటా దాదాపు 63 మిలియన్ల టిబి రోగుల ప్రాణాల్ని కాపాడటం జరుగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన 11 ప్రపంచ ప్రజారోగ్య సమస్యలలో ఏయిడ్స్, మలేరియా, హెపటైటిస్ లాంటి అంటువ్యాధుల జాబితాలో క్షయవ్యాధి ఒకటిగా చేర్చడం జరిగింది. వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు, తుమ్మినపుడు వెలువడే సూక్ష్మ బింధువులు ఇతరులు పీల్చినపుడు టిబి అంటువ్యాధి ఇతరులకు సంక్రమిస్తుందని తెలుసుకోవాలి.

ప్రపంచ మానవాళిని శతాబ్దాలుగా పట్టి పీడిస్తున్న ఇలాంటి భయంకర క్షయ అంటువ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించే దిశలో ఐరాస చేపట్టిన 'ప్రపంచ క్షయ నిర్మూలన దినాన్ని' ప్రతి ఏటా 24 మార్చి రోజున 1982 నుంచి నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచ క్షయ నిర్మూలన దినం–2024 ప్రకారం 'అవును, మనం టిబిని అంతం చేయవచ్చు (ఎస్ వి కెన్ ఎండ్ టిబి)' అనబడే నినాదం తీసుకోబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2023 నాటికి 3.5 మిలియన్ల పిల్లలు, 1.5 మిలియన్ల పెద్దలను టిబి వ్యాధి నుంచి విముక్తం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్షయ వ్యాధి నిర్మూలన, చికిత్స, వ్యాధి కట్టడిలో జవాబుదారీతనం, టిబి నిర్మూలనకు/పరిశోధనలకు అవసర నిధుల సమీకరణ, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను తొలగించడం, టిబి రోగుల్లో ఆత్మవిశ్వాసం నింపడం లాంటి చర్యలు చేపట్టడం జరుగుతున్నది. భయానక క్షయ వ్యాధి ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య, సాంఘీక, ఆర్థిక దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని గమనించాలి.

ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య సమస్యగా నిలిచిన టిబితో భారత్‌లో ప్రతి ఏటా 2.20 లక్షల మరణాలు క్షయ వ్యాధి వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచ టిబి మరణాల్లో ఇండియా 3వ స్థానంలో ఉంది. అత్యధిక టిబి మరణాలు రికార్డు అవుతున్న 8 దేశాల (ఇండియా, ఇండోనేషియా, చైనా, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్, నైజీరియా, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా) జాబితాలో ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. 2016లో 2.79 మిలియన్ల కొత్త టిబి కేసులు, 4.35 లక్షల టిబి మరణాలు, 1.47 లక్షల ఔషధ–నిరోధకత కేసులు, 46 శాతం చికిత్సతో నయం అయిన వారు ఉన్నారని తేలింది. ఇండియాలో 2006–14 మధ్య క్షయ వల్ల ఒక బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా. ఇండియాలో 2025 వరకు క్షయ నిర్మూలన చేయాలనే ఆశయంతో 'జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమం' తీసుకోవడం, పలు రకాల చర్యలు చేపట్టడం జరుగుతోంది. వ్యాధిగ్రస్తుల్ని గుర్తించడం, చికిత్సలు అందించడం, వ్యాధి నిర్మూలనకు 'నిక్షయ్ పోషన్ యోజన' ద్వారా పోషకాహారాన్ని అందించడం లాంటి చర్యలు తీసుకుంటున్నారు. టిబిలో ఆక్టివ్ ( వ్యాధి లక్షణాలు కలిగిన వారు), ఇనాక్టివ్ (రోగం ఉన్నా తెలియని వారు) రకాలు ఉన్నాయి.

ఊపిరితిత్తులకు సంబంధించిన అంటువ్యాధిగా క్షయరోగాన్ని గుర్తించినప్పటికీ, దీనితో కిడ్నీ, ఎముకలు, కీళ్ళు, లింఫ్ నోడ్స్ లాంటి ఇతర అవయవాలు కూడా ప్రభావితం అవుతాయి. క్షయవ్యాధి లక్షణాల్లో దీర్ఘకాలపు దగ్గు, ఆకు పచ్చ/పసుపు/రక్తపు కఫం రావడం, బరువు తగ్గడం, జ్వరం, చేమట, ఛాతి నొప్పి, ఆకలి మందగించడం, కండరాల నొప్పి, శ్వాస ఇబ్బంది లాంటివి కనిపిస్తాయి. ఆంటీబయాటిక్స్‌తో నయం చేయగల టిబితో పాటు ఔషధ–నిరోధక స్థితి కూడా కనిపిస్తున్నది. 2017–25 మధ్య క్షయవ్యాధిని భారత్ నుంచి తరమటానికి 'నేషనల్ స్ట్రాటజిక్ ప్లాన్'తో పాటు 'నేషనల్ టిబి నిర్మూలన కార్యక్రమం' కూడా తీసుకున్నారు. వ్యాధిగ్రస్తులకు పోషకాహారం, ఆరోగ్య సంస్థలకు చేయూత, ప్రైవేట్ చికిత్సకు సహాయం, గిరిజన టిబి రోగులకు ఉచిత రవాణా వసతి లాంటి టిబి నిర్మూలన చర్యలు ప్రభుత్వాలు తీసుకుంటున్నాయి. పిల్లల్లో టిబిని గుర్తించడం, కొన్ని సందర్భాలలో వ్యాధి లక్షణాలు కనిపించక పోవడం అతి పెద్ద సమస్యలుగా అడ్డు నిలుస్తున్నాయి. పిల్లలకు 'బిసిజి' టీకాలు ఇప్పించడం ఎన్నటికీ మరువరాదు. వ్యాధిగ్రస్తులు మందుల్ని విధిగా వేసుకోవడం, డాక్టర్‌ను సంప్రదించడం, దగ్గినపుడు/తుమ్మినపుడు తుండు గుడ్డతో కప్పుకోవడం, తరుచుగా చేతులు శుభ్రపరుచుకోవడం, ఇతరులకు దూరంగా ఉండడం, గదిలో గాలి ప్రవహించేలా/ వెలుతురు నిండుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం, ప్రజారవాణ వినియోగానికి దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటూ, వ్యాధి వ్యాప్తిని కట్టడి చేయడం మనందరి బాధ్యతగా గుర్తించాలి. ఈ క్రమంలో 2024 నినాదాన్ని నిజం చేస్తూ క్షయవ్యాధి రహిత భారతాన్ని నిర్మించడంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం, ఆరోగ్య భారతాన్ని ఆకాంక్షిద్దాం.

# మోగింది ఎన్నికల నగారా

భారత్, అమెరికా సహా ప్రపంచం మొత్తంలో సగం జనాభా గల 50 కంటే ఎక్కువ దేశాలలో 2024లో ఎన్నికలు జరుగబోతుండడం విశేషం. భారత ఎన్నికల కమిషన్ సమాచారం ప్రకారం 2019 సార్వత్రిక ఎన్నికల నాటికి అర్హులైన నమోదిత ఓటర్ల సంఖ్య 89.6 కోట్లు కాగా, జనవరి 1, 2024 నాటికి ఆ సంఖ్య 96.88 కోట్లకు చేరుకున్నది. మార్చి 10, 2024 నాటికి మొత్తం నమోదిత ఓటర్లు 81,87,999 మంది. 85 నుంచి 100 సంవత్సరాలు పైబడిన వయోజనులు 2,18,442 మంది వృద్ధులు కావడం విశేషం. 17వ లోక్‌సభకు 2019లో జరిగిన ఎన్నికలలో యువతరం, విద్యావంతులు, మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పాటు పోటీ చేయడం కూడా విశేషం. 17వ లోక్‌సభ (జూన్ 2019 మే 2024) ను దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు. భారత్‌లో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రజాస్వామ్య చరిత్రలో నిర్వహింపబడుతున్న అతి పెద్దవిగా అభివర్ణించవచ్చు. ఈ ఎన్నికలు అమెరికాను మించిపోవడమే కాదు, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 90 కోట్ల అర్హులైన ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు 8.7 బిలియన్ల అమెరికా డాలర్లను వెచ్చించారంటే ఆశ్చర్యం కలుగకమానదు. ఈ ఎన్నికలలో 673 పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 8,054 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా తరలిస్తున్న దాదాపు రూ. 3100 కోట్ల విలువ గల మద్యం, నగదు, బంగారం, మత్తు పదార్థాలు వగైరాలను ఎన్నికల సంఘం జప్తు చేయడం విస్మయం కలిగిస్తుంది. ఉభయ సభలను నడపడానికి తీసుకునే పన్ను చెల్లింపుదారుల డబ్బు కంటే పార్లమెంట్‌లో అంతరాయాలకు ఎక్కువ ఖర్చవుతున్నది. మార్చి 2023లో లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ పిడిటి ఆచారి ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ పార్లమెంటు కార్యకలాపాలు నిర్వహించడానికి భవనం నిర్వహణ, విద్యుత్, నీరు, పెట్రోల్, ఆహారం, పార్లమెంటు భద్రత, ఎంపిలు, వారి అంగరక్షకులు, పార్లమెంట్ సిబ్బంది, ఉద్యోగులందరి జీతభత్యాలు వంటి ఇతర నిర్వహణ ప్రత్యక్ష, పరోక్ష ఖర్చుల నిమిత్తం నిమిషానికి దాదాపు రూ. 2.5 లక్షలు ఖర్చవుతుందని వివరించారు.

ప్రజల నుండి పన్నుల రూపంలో సేకరించిన ప్రజా ధనం దుర్వినియోగానికి ఉదాహరణగా 2021లో వర్షాకాల సమావేశాల సందర్భంగా నిర్ధారిత 107 గంటలలో కేవలం 18 గంటలు పార్లమెంటు కార్యకలాపాలు కొనసాగాయి. ఫలితంగా పన్ను చెల్లింపుదారుల విలువైన రూ. 133 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# స్థానిక వార్తలు

## ఘనంగా మల్లన్న స్వామి జాతర మహోత్సవం



**వాస్తవ నేస్తవం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి మల్లన్న స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉత్సవ విగ్రహాలను ఒగ్గు చప్పులతో పోతరాజు విన్యాసాల నడుమ గంగకు వెళ్ళుట ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహాలను గంగ వద్దకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయినవోలు ఒగ్గు శ్రీశైలం కళాబృందం, ఆలయ నిర్వాహకులు వీఎస్ ఎల్లయ్య, ముద్దంగుల ఎల్లయ్య, సోలక్ పల్లి రాములు, సుభాష్, శ్రీశైలం, భాస్కర్, శ్రావణ్ కుమార్, మహేష్, నరసింహ, లక్ష్మి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునికి కృతిమ కాలుని పెట్టించిన బాలాగౌని రాములు గౌడ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలగౌని రాములు గౌడ్, యువ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్, చేతుల మీదుగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల తండాలో వికలాంగునికి తన సొంత ఖర్చుతో కృతిమ కాలునీ సమకూర్చిన తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలగౌని రాములు గౌడ్, బాలగౌని సాయి చరణ్ గౌడులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బాలగౌని సాయిచరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు కృషి చేయాలి

**కౌన్సిలర్ చంద్రారెడ్డి**

**నూతన సీఐ ను సన్మానించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలో సి.ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ గారిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డితో కలిసి కౌన్సిలర్లు సీ.ఐను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో శాంతి భద్రతల స్థాపనకు కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి సి.ఐ'ని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. మున్సిపాలిటీకి రావడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు లక్ష్మ రెడ్డి రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రమణయ్య, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, పరుశురాం, వెంకటయ్య, నర్సింహా రాజు, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట స్పూర్తితో యువత ఉద్యమించాలి



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల బలిదాన్ దివాస్ సందర్భంగా శనివారం హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన గొప్ప వ్యక్తులు అని, జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్రపులవనంలో ఉరి కంబాన్ని ఎగతాళి చేస్తాం అని ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చి స్పూర్తిని నింపారని అన్నారు. నేటి యువత వారి స్పూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అఖిల్, రఘు, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





**వాస్తవ నేస్తం,కోటగిరి:** బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి పోతంగల్, కోటగిరి ఉమ్మడి మండలాలో భారీగా చేరికలు జరిగాయి. కోటగిరి మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్ 50 మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదేవిదంగా పోతంగల్ మండలం హంగర్గా ఫారంలో 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం తో రాబోయే ఎంపీ ఎలక్షన్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న సురేష్ షెట్కర్ కు బాన్సువాడ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు యెలమంచిలి శ్రీనివాస్, రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్,సొసైటీ చైర్మన్ లు డాక్టర్. సునీల్ కుమార్, కమలాకర్ రెడ్డి,దశరథ్, డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, కోటగిరి మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గంధపు పవన్, డిసిసి డెలిగేటి సభ్యులు కూనీపూర్ రాజిరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నజీర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సలీం ,కృష్ణారెడ్డి, బర్ల గంగారం భజరంగ్ దత్తు, ధన్ రాజ్, ఖాదర్, తయ్యూబ్,ఫెరోజ్,మాక్బూల్, గౌస్, జలీల్ సమద్,ముఖీద్, ఆమెర్, గౌస్ పాషా, మౌలానా, మెహబూబ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ప్రయివేట్ హాస్పిటలలో డిఎంఎచ్ఓ తనిఖీలు

**- స్కానింగ్ సెంటర్, ఫిజియోథెరపీ క్లినిక్ సీజ్**






**వాస్తవ నేస్తం,అనంతగిరి:** కోదాడ పట్టణంలోని పలు ప్రయివేట్ వైద్యశాలల ల్యాబ్ లు, స్కానింగ్ సెంటర్ లను శనివారం సూర్యాపేట డిస్ట్రిక్ట్ మెడికల్ ఎండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొటాచలం తనిఖీలు చేశారు. పట్టణంలోని వసంతి ఆర్థో కేర్ హాస్పిటల్ నందు నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్, ఫిజియోథెరపీ క్లినిక్ లను గడువు దాటి దాదాపు 15 నెలలు అయినా కానీ లైసెన్స్ రెన్యువల్ చెయ్యకపోవడంతో శనివారం మరోసారి తనిఖీ చేసి సీజ్ చేశారు . అలాగే పట్టణంలోని సత్య నర్సింగ్ హోమ్ నందు స్కానింగ్ మిషన్ ను కూడా తనిఖీ చేశారు. కోదాడ పట్టణంలో పలు ప్రయివేట్ వైద్యశాలల నందు సిజీరియన్ ల రేటు అధికంగా ఉందని దీనిపై కూడా దృష్టి సారించామని ఇప్పటికే కొన్ని వైద్యశాలలకు నోటీసులు కూడా ఇచ్చామన్నారు. ఇప్పటికైనా డాక్టర్లు సాధారణ కాన్పులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే తప్ప సిజిరియన్ చెయ్యొద్దని అన్నారు. అలాగే స్కానింగ్ సమయంలో లింగ నిర్ధారణ చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, అలాగే అబార్షన్లు జరిగినట్లు తెలిసిన హాస్పిటల్ లైసెన్స్ మరియు డాక్టర్ పట్టా ను రద్దు చేస్తామని హెచ్చరించారు, ప్రతి హాస్పిటల్ యాజమాన్యం తమ లైసెన్స్ కాపీలను టైం ప్రకారం రెన్యూవల్ చేయించుకోవాలని, అన్ని ప్రమాణాలు పాటించాలని అన్నారు. అలాగే పట్టణంలో కొందరు డాక్టర్లు ఇతర దేశాలలో డిగ్రీ పూర్తి చేసి స్క్రీనింగ్ టెస్ట్ పాస్ అవ్వకుండానే డాక్టర్లు గా చలామణి అవుతున్నారని త్వరలో వారి పై కూడా దాడులు చేస్తామని అన్నారు, ఈ తనిఖీలలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నిరంజన్, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ పి వెంకట్ రమణ, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జయశంకర్, మీడియా అధికారి అంజయ్య గౌడ్ మరియు జిల్లా గణాంక



అధికారి పి వీరయ్య పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లోఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్ కమిటీ(ఎం.సి.ఎం.సి) ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి శనివారం పరిశీలించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను ,ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. మెదక్ కామా రెడ్డి జిల్లాల ఎం.సి.ఎం.సి నొడల్ అధికారులతో కలిసి ఎప్పటికపుడు మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ, సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం,పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయం లో నమోదు చేయడం జరుగు తుందని తెలిపారు. శాటి లైట్ ఛానల్ లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా,ఈ పేపర్ లో ప్రకటనలు,బల్క్ ఎస్.ఎం.ఎస్.,వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డి.అర్. ఓ పద్మజారాణి, జిల్లా పౌర సంబంధాల అధికారి జి ఏడుకొండలు, ఏవో పరమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేతితో భోజనం చేయడం వల్ల ఏకంగా అన్ని రకాల ప్రయోజనాలా?

కాలం మారిపోవడంతో మనుషుల ఆహారపు అలవాట్లు జీవనశైలి నడవడిక ప్రతి ఒక్కటి కూడా మారిపోయాయి. ఇదివరకటి రోజుల్లో మన పెద్దలు ఆహారం భోజనం చేసేటప్పుడు ఎంచక్కా అందరూ ఒకేసారి నేలపై కూర్చుని చక్కగా చేతితో భోజనం చేసేవారు.కానీ రాను రాను ఆ రోజులే కరువయ్యాయి. డైనింగ్ టేబుల్ పై కూర్చుని స్పూన్ లతో తినడం అలవాటు చేసుకున్నారు. కేవలం ఒక్క ఆహార మాత్రమే కాకుండా టిఫిన్ లంచ్ ఇవన్నీ కూడా చేతితో కాకుండా స్పూన్ లతో తినడానికి బాగా అలవాటు పడిపోయారు. ఇంకా చెప్పాలంటే ఈ తరం రాబోయే తరం ప్రేక్షకులకు కూడా ఇవి అలవాట్లు నేర్పిస్తుండడం ఆశ్చర్య పోవాల్సిన విషయం. ఆ సంగతి పక్కన పెడితే స్పూన్లతో కాకుండా చేతితో ఆహారం తింటే ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి అంటున్నారు నిపుణులు. అందరికీ ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చేతులతో తినే సమయంలో ముందుగా ఆహారాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుంటాం. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. పోషకాలను బాగా గ్రహించడంలో సహాయపడుతుంది. చేతులతో ఆహారం తినేవారిలో ఆహారాన్ని చేయి తాకగానే జ్ఞాన నాడుల ద్వారా మెదడు, పొట్టకు సంకేతాలు చేరుతాయి. దీని వల్ల జీర్ణరసాలు, ఎంజైములు విడుదలై జీర్ణక్రియ సక్రమంగా సాగుతుంది. చేతులతో తినే సమయంలో ఆహారాన్ని నేరుగా చేతిలోకి తీసుకుని నోటిలో పెట్టుకుంటాం. అప్పుడు ముక్కుద్వారా ఆ వాసన ఆహారం రుచిని మరింత పెంచుతుంది. ఇది చెంచాతో తినేటప్పుడు అనుభవించదు. మన చేతులతో తినేటప్పుడు మనం తినే ఆహారాన్ని సహజంగా కొలుస్తాము. చెంచాతో తింటే అతిగా తినే అవకాశం ఉంది. చెంచాతో అతిగా, వేగంగా తినడం వల్ల శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. ఇది టైప్ -2 డయాబెటిస్‌కు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం మన చేతులతో తినేటపుడు ఆహారం ఆకృతి, ఉష్ణోగ్రతను పసిగట్టవచ్చు. ఇది ఆహారంతో మరింత సన్నిహిత సంబంధాన్ని ఏర్పరుస్తుంది. అంతేకాదు మన చేతులు, కడుపు, పేగులు కొన్ని మంచి బ్యాక్టీరియాలను కలిగి ఉంటాయి. ఇవి మనల్ని వ్యాధుల నుంచి కాపాడతాయి. చేతులతో భోజనం చేయడం చాలా మందికి ఆచారం. ఇది కుటుంబం కలిసి తినడం సామాజిక కోణాన్ని మెరుగుపరుస్తుంది. చేతులతో భోజనం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుంది. దీంతో మనసుకు ఆనందం కలుగుతుంది. కాబట్టి వీలైనంత వరకు చేతులతో తినడం మంచిది. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు



## పాల ఉత్పత్తులు ఎంత మొతాదులో తీసుకుంటే హెల్త్‌కి మంచిది?



పాలు, పాల ఉత్పత్తులు ఆరోగ్యానికి చాలా విధాలుగా మేలు చేస్తాయి. ముఖ్యంగా ఇవి ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి.పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది.పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పాల నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది.పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు.నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు.క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర కలపకూడదు.చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు.

## పెసరపప్పుతో అద్భుతమైన ప్రయోజనాలు!

పెసరపప్పులో ఎన్నో అద్భుతమైన పోషకాలు కలిగి ఉంటాయి. ఇది మన ఆరోగ్యానికే ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి.. పెసరపప్పు భారతీయ శాకాహార పప్పుగా కూడా పిలుస్తారు.దక్షిణాది భారత దేశంలో ఈ పెసరపప్పుకు చాలా ప్రాధాన్యత ఉన్నది. ఇవి చూడడానికి చిన్నగా గుండ్రంగా పసుపు రంగులో ఉన్నప్పటికీ ఇందులో చాలా పోషకాలు కలిగి ఉంటాయి. ప్రోటీన్, ఫైబర్, ఐరన్, పొటాషియం, విటమిన్స్ వంటివి పుష్కలంగా లభిస్తాయి.. పెసరపప్పుతో కలిగేటువంటి కొన్ని ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి మనం చూద్దాం. పెసరలో ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మలబద్ధక సమస్యను ఇతర జీర్ణ సమస్యలను సైతం నివారించడానికి ఉపయోగపడుతుంది.. ఫైబర్ మలం పరిమాణాన్ని కూడా పెంచుతుంది అలాగే వాటి కదలికలను కూడా సులభంగా చేస్తుందట.మధుమేహం నియంత్రణలో ఉపయోగించడానికి ఈ పెసరపప్పును ఉపయోగిస్తారు. ఇందులో ఉండే గ్లైసోమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను పెరగకుండా చేస్తుంది. పెసరలో ఫైబర్ పొటాషియం వంటివి ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణ చేయడానికి సహాయపడుతుంది. పెసరల ప్రోటీన్ ఫైబర్ పుష్కలంగా ఉండడం వల్ల ఇది తిన్నప్పటికీ కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది. అందుకే అతిగా తినకుండా ఉండేలా సహాయపడుతుంది.పెసరలో ఉండేటువంటి విటమిన్స్ యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు జలుబు ఫ్లూ వంటి వ్యాధులను కూడా రాకుండా చేస్తాది.పెసరలో విటమిన్-ఎ ఉండడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల ఇది చర్మాన్ని ఆరోగ్యంగా యవ్వనంగా ఉంచేలా సహాయపడతాయి.ఇందులో ప్రోటీన్ ఐరన్ వంటివి పుష్కలంగా ఉండడం వల్ల శరీరానికి బలం అందించడమే కాకుండా జుట్టుకు కూడా బలంగా దృఢంగా పెరిగేలా సహాయపడతాయి. ఈ పెసరపప్పును ఉడికించి అయిన లేకపోతే సాంబారులోనైనా మొలకెత్తించిన గింజలను సలాడ్ ద్వారా ఏ రకంగా తిన్నా కూడా వీటివల్ల మనకి లాభాలే ఉంటాయి. ముఖ్యంగా పెసరట్టు పెసరపప్పు వంటివి కూడా చేసుకోవచ్చు.



## మీ ముఖం చూసి.. మీ కిడ్నీ పాడైందో లేదో చెప్పొచ్చు

కిడ్నీలు మన శరీరంలో ఒక ముఖ్యమైన అవయవం. ఇది రోజంతా నాన్‌స్టాప్‌గా పని చేస్తుంది. మూత్రపిండాలు మన శరీరం నుండి విషాన్ని ఫిల్టర్ చేయడానికి, వాటిని మూత్రం ద్వారా విసర్జించడానికి బాధ్యత వహిస్తాయి. కిడ్నీలు శుభ్రపరిచే పనిని చేస్తాయి. అవి సమస్యలకు గురయ్యే అవకాశం ఎక్కువ. ఒక వ్యక్తి తగినంత నీరు తాగకపోతే కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇది కాకుండా అధిక రక్తపోటు, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు, ఊబకాయం, ధూమపానం కూడా మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదాన్ని పెంచుతాయి. మూత్రపిండాల వ్యాధులు అభివృద్ధి చెందుతాయి. అలాగే కుటుంబంలో ఎవరికైనా కిడ్నీ సమస్యలు ఉంటే వారికి కూడా కిడ్నీ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కిడ్నీలకు సంబంధించిన సమస్య ఉంటే వాటి గురించి మనకు తెలియజేయడానికి మన శరీరం కొన్ని సంకేతాలను చూపుతుంది. కిడ్నీలో ఏదైనా సమస్య ఉంటే ముఖంలో, కళ్లలో లక్షణాలు కనిపిస్తాయి. కిడ్నీ వ్యాధి ఉంటే ముఖం, కళ్లలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో చూద్దాం. కిడ్నీ సమస్యలకు కంటి వాపు మొదటి సంకేతం. మూత్రపిండాలు అదనపు ద్రవాలను సరిగ్గా బయటకు పంపలేనప్పుడు లేదా కష్టపడనప్పుడు, ఆ ద్రవాలు కళ్ళ చుట్టూ




పేరుకుపోతాయి. వాపునకు కారణమవుతాయి. అటువంటి కంటి వాపు నిరంతరంగా లేదా తీవ్రంగా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. అసహ్యకరమైన నల్లటి వలయాలు, తగినంత నిద్ర లేకపోవడం వల్ల మాత్రమే కాకుండా మూత్రపిండాల సమస్యల వల్ల కూడా సంభవించవచ్చు. ఈ సందర్భంలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మీ చర్మం రంగు సాధారణం కంటే పసుపు లేదా లేతగా కనిపిస్తే, మీ కిడ్నీలతో సమస్య ఉండవచ్చు. కిడ్నీలు సరిగా పని చేయనప్పుడు, శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోయినప్పుడుచర్మపు రంగు మారుతుంది. మీరు మీ చర్మం రంగులో ఏదైనా అసాధారణ మార్పును గమనించినట్లయితే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

## పుచ్చకాయ గింజల లాభాలు..



వేసవి వచ్చిందంటే ఇళ్లల్లో పుచ్చకాయలు కనిపిస్తుంటాయి. వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండేందుకు పుచ్చకాయలు తినడం మంచి అలవాటు. అయితే కేవలం కాయలు మాత్రమే కాదు, వాటి విత్తనాలతో కూడా బోలెడు బెనిఫిట్స్ ఉన్నాయని మీకు తెలుసా? పుచ్చకాయ గింజల్ని పారవేసేముందు ఈ విషయాలు తెలుసుకోండి. పుచ్చకాయ తిని వాటి గింజలు పారవేస్తున్నట్టయితే మీరు చాలా బెనిఫిట్స్ మిస్సవుతున్నట్టే. ఎందుకంటే పుచ్చకాయ గింజల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అవేంటంటే..పుచ్చకాయ గింజల్లో ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి మినరల్స్‌తో పాటు పాలీ అన్‌శాచురేటెడ్, మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్‌లు కూడా ఉంటాయి. ఇవి చాలా అరుదుగా లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు.పుచ్చకాయ గింజల్లో ఉండే మెగ్నీషియం రక్తంలో షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. పైగా ఇందులో ఉండే క్యాలరీలు కూడా తక్కువే. కాబట్టి డయాబెటిస్ ఉన్నవాళ్లకు పుచ్చగింజలు ఎంతో మేలు చేస్తాయి.పుచ్చకాయ గింజల్లో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ మెదడు ఆరోగ్యానికి మంచిది. అలాగే ఇవి చర్మాన్ని కూడా తేమగా, మృదువుగా ఉంచడంతో సాయపడతాయి. పుచ్చగింజల నుంచి తీసిన నూనెను పలురకాల స్కిన్ కేర్ ప్రొడక్ట్స్‌లో కూడా వాడతారు.పుచ్చకాయ గింజల్లో ఉండే పోషకాలు సమ్మర్‌లో కామెర్ల సమస్యను నిరోధిస్తాయి. అలాగే ఇవి కిడ్నీల ఆరోగ్యానికి కూడా మంచివి. సమ్మర్‌లో వేడి చేయకుండా, యూరిన్ ఇన్ఫెక్షన్లు రాకుండా చూస్తాయి. పుచ్చకాయ గింజలతో ఇన్ని లాభాలున్నాయి. కాబట్టి ప్రతిఒక్కరూ వాటిని పారవేయకుండా ఏదో రూపంలో తీసుకోవడం మంచిది. వీటిని కాయతోపాటే నేరుగా తినేయొచ్చు. లేదా సలాడ్స్, ఓట్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అదీ కుదరకపోతే పుచ్చ గింజలను ఎండబెట్టి వాటిని పొడిచేసి వాటితో టీ తయారుచేసుకోవచ్చు. లేదా పాన్‌పై కాల్చి కూడా తినొచ్చు.

## పరగడుపున నిమ్మరసం తాగితే..



మనలో చాలామందికి ఉదయం నిద్ర లేవగానే పరగడుపున నిమ్మరసం నీళ్లు తాగడం అలవాటు. నిమ్మరసం నీళ్లు తాగడం వల్ల మంచి మంచి ప్రయోజనాలు ఉన్నాయని, రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందని చాలామంది ఉదయాన్నే ఈ నీటిని తాగుతూ ఉంటారు. మరి ఉదయాన్నే తాగితే ఏం జరుగుతుంది? వాటి వల్ల ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయం పూట నిమ్మరసం నీళ్లు తాగితే శరీరంలోని వ్యర్థాలను, టాక్సిన్స్ ను తొలగిస్తాయి. గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని ప్రేరేపించి మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.నిమ్మకాయలతో పాటు ఇతర సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇన్ఫెక్షన్ల నుంచి విటమిన్ సి శరీరాన్ని రక్షిస్తుంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తిని, ఐరన్ శోషణ, కొల్లాజెన్ సంశ్లేషణ లో ఉపయోగపడుతుంది. ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉండటానికి రోజంతా హైడ్రేట్‌గా ఉండాలంటే ప్రతి రోజూ తగినంత నీరు తాగాలి. నిమ్మకాయలో ఉండే పెక్టిన్ ఫైబర్ తినాలి అనే కోరికలను తగ్గిస్తుంది. దీనివల్ల సులువుగా బరువు తగ్గుతారు. నిమ్మరసం నీరు ఆకలిని అణచివేస్తుంది. డిటాక్స్ వాటర్ జీవక్రియను మెరుగుపరుస్తుంది. నిమ్మరసం నీళ్లు మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తాయి. కిడ్నీల్లో ఖనిజాలు చేరడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. కాల్షియం ఆక్సలేట్ తో ఏర్పడే వీటికి సిట్రేట్‌ను దివ్యమైన ఔషధంలా పనిచేస్తుంది. శరీరం %జూఎ% స్థాయిలను సమతుల్యం చేయడానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తోడ్పడుతుంది. అలాగే నిమ్మరసంలో ఉండే సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శ్వాసను తాజాగా చేయడానికి, బ్యాక్టీరియా వల్ల వచ్చే నోటి దుర్వాసనను అరికడతాయి. నిమ్మరసంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ ఏర్పాటును అడ్డుకుంటాయి. దీనివల్ల హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తగ్గుతుంది. కాబట్టి ఉదయాన్నే పరగడుపున నిమ్మకాయ నీళ్లు తాగడం మంచిదే. ఇలా తాగడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అలా అని ఎక్కువగా తాగితే మాత్రం పలు రకాల సమస్యలు తప్పవు.

# స్థానిక వార్తలు

## మండుతున్న ఎండలు.. ఏసీ ని దొంగలించిన దుండగులు

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు**



**వాస్తవ నేస్తం,బోనకల్:** ఎండాకాలం వచ్చేసింది పగటిపూట ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండవేడికి తట్టుకోలేక ప్రజలు కూలర్లు, ఏసీలు కి అలవాటు పడ్డారు. కొంతమంది ఆర్థిక భారంతో ఫ్యాన్ తో సరిపెట్టుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే... బోనకల్ మండల కేంద్రంలో ఓ కుటుంబం ఈ మధ్యకాలంలో ఆంధ్రా నుండి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. వారు సామాన్లు సర్దుకునే క్రమంలో అక్కడి నుంచి తెచ్చుకున్న ఏసి మారిన కొత్త ఇంటికి బిగిద్దామని అనుకోని వరండాలో పెట్టారు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఏసీ ని కాస్త మాయం చేశారు. దీంతో బాధితుడు లబోదిబోమంటూ స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. ఎండాకాలంలో ఏసీ వేసుకొని కొంచెం చల్లబడదామంటే దొంగలు కాస్త ఉన్న కాస్త ఏసీ నీ దొంగిలించడంతో చేసేదేమీ లేక ఆర్థిక భారంతో మరో ఏసీ కొనలేక ఉక్కపోతలో ఉడికిపోతున్నట్టు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మా ఏసీ దొరికేది ఎప్పుడు మేము చల్లగా పవళించేది ఎప్పుడు అని బాధిత కుటుంబం బాధపడుతూ ఉన్నారు. మండల కేంద్రంలో ఈ మధ్యకాలంలో దొంగలు బెడద ఎక్కువగా ఉందని కాస్త రాత్రి సమయంలో ఏదైనా వస్తువు బయట పెట్టాలంటే భయమేస్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో దొంగలు విచ్చలవిడిగా తిరుగుతున్నట్లు స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మోడీకి హటావో.. దేశ్ కు వచ్చావో

**ప్రతి పక్ష పార్టీల బలహీన పర్చే కుట్రలో భాగమే ఈ చర్యలు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** దేశంలో ప్రతి పక్ష పార్టీల నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని, కాంగ్రెస్ పార్టీ అకౌంట్స్ సీజ్ చేసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వ చర్యలను ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు, మేధావులు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు వామపక్షాల పార్టీల పిలుపుమేరకు సంగారెడ్డి కొత్త బస్టాండ్ దగ్గర సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణి తీవ్రంగా ఖండించారు. స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈ డి– ఐ టి– సి బి ఐ లను తమ జేబు సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా బిజెపి ఏ తర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని విమర్శించారు.

## చక్కర్లు కొడుతున్న జెట్ విమానం

**కరీంనగర్ :** విమానం ఆకాశంలో వెళ్తుంది అంటేనే ఆశ్చర్యంగా చూస్తాం. ఇక మన ఊరికి హెలిక్యాప్టర్ వచ్చిందంటే ఎవరు వచ్చారని ఆరా తీస్తాం. ఎందుకంటే దగ్గర నుంచి చూడడం చాలా మందికి వీలు కాదు. అయితే.. ఆ జిల్లాలో మాత్రం ఓ జెట్ విమానం వారం రోజులుగా చెక్కర్లు కొడుతోంది. అది కూడా తక్కువ ఎత్తులో తిరుగుతోంది. దీంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఆ జిల్లా అటవీ జిల్లా కావడం కూడా భయానికి కారణం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, మంథని అటవీ ప్రాంతాలతోపాటు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల చెన్నూర్ అటవీ ప్రాంతాల్లో ఓ జెట్ విమానం వారం రోజులుగా చెక్కర్లు కొడుతోంది. ఇళ్లపై నుంచే వెళ్తోంది. దీంతో అసలు ఈ విమానం ఎందుకు తిరుగుతుందని రెండు జిల్లాల అటవీ గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ విమానాన్ని ఎవరు పంపించారు, ఎందుకు వారం రోజులుగా ఇక్కడే తిరుగుతుందని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు కొందరు ఆందోళన చెందుతున్నారు. అసలు ఏం జరుగుతుందని టెన్షన్ పడుతున్నారు. మరోవైపు నాలుగు రోజుల క్రితం సరిహద్దున ఉన్న మహారాష్ట్రలోని గచ్చిరోలి జిల్లా అటవీ ప్రాంతంలో ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎన్కౌంటర్లో నలుగురు మావోయిస్టులు చనిపోయారు. ఈ క్రమంలో జెట్ విమానం ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోటగా ఉన్న పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో చెక్కర్లు కొడుతుండడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. జిల్లాల్లో మావోయిస్టులు ఎవరైనా ఉన్నారా.. అని అనుమానిస్తున్నారు. వారికోసమే జెట్ విమానం తిరుగుతుందా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో అనుమానం కూడా స్థానికులకు కలుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర ప్రాజెక్టుల అధ్యయన సంస్థ కాళేశ్వరం డ్యామేజీపై సర్వే చేసింది.

## ఎమ్మెల్సీలు పట్నం, కూనుకుంట్లపై అనర్హత వేటు

### మండలి ఛైర్మన్ కు బీఆర్ఎస్ ఎల్పీ వినతి

**హైదరాబాద్ :** బి ఆర్ యస్ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి , కూసుకుంట్ల దామోదర్ రెడ్డి ల పై అనర్హత వేటు వేయాలని బి. ఆర్. యస్ శాసన సభాపక్షం తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి పిటిషన్ సమర్పించింది .జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీలు ఎమ్ యస్ ప్రభాకర్ రావు , యాదవ రెడ్డి , శేరి శుభాష్ రెడ్డి ,బి ఆర్ ఎస్ ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం .రమేష్ రెడ్డి చైర్మన్ ను కలిసి పిటిషన్ తో పాటు పలు ఆధారాలను సమర్పించారు

# గిరిజన బిడ్డకు సామాజిక సేవలో కమల్ పురస్కార్ అవార్డు

**ప్రశంసిస్తున్న జిల్లా ప్రజలు**

**వాస్తవ నేస్తం,ఖమ్మం:** గిరిజన బిడ్డకు సామాజిక సేవలో కమల్ పురస్కార్ అవార్డు వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, గొర్రెలపాడు తండాలోని చాంప్లా తండాకు చెందిన డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ గత 30 సంవత్సరాలనుండి సామాజిక ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ, సామాజిక స్పృహతో కులమతాలకు అతీతంగా పేదలకు అండగా నిలుస్తూ అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా అనేకును వారి కష్టాల్లో నేను సహితమంటూ అండగా నిలిచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనేపథ్యంలో డాక్టర్ పీటర్ నాయక్ సేవలను తెలుసుకున్న వెయిల్ ఫౌండేషన్ సంస్థ ముందుకు వచ్చి డాక్టర్ పీటర్ నాయక్ ను సామాజిక సేవలను గుర్తించి కమల్ పురస్కార్ వార్డ్ తో సత్కరించారు. డాక్టర్ పీటర్ నాయక్ లకావత్, గౌరవ చైర్మన్, పీటర్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు. సమాజానికి ఆయన చేసిన విశేషమైన సేవలు ప్రతిష్టాత్మకమైన కమల్ రత్న పురస్కార్ 2024 అవార్డుతో గుర్తించి, సత్కరించారు. అతనికి గౌరవ వెయిల్ ఫౌండేషన్ ద్వారా ఈ విశిష్ట ప్రశంస పత్రం కూడ అందించారు. డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సాంఘిక సంక్షేమ రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా, దర్శనికునిగా, నాయకుడుగా, డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారు. వెయిల్ ఫౌండేషన్ ద్వారా వారి సేవల్ని గుర్తించి ప్రశాంశించడం మా సంస్థకే చాలా గర్వకారణం. గౌరవ డాక్టర్ పీటర్ నాయక్ గారు మాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, ఎందరికో ఆర్థిక చేయూతనందించిన అనేక



KAMAL RATNA PURASKAR 2024
Award Declaration

Dr. Peter Naik Lakavath
Telangana State

March 20, 2024

Dr. Peter Naik Lakavath, the esteemed chairman and founder of the Peter Naik Charitable Trust, hails from the vibrant state of Telangana. His remarkable contributions to society have been recognized and honored with the prestigious Kamal Ratna Puraskar 2024 Award, bestowed upon him by the esteemed Veyil Foundation. This distinguished accolade has been bestowed upon Dr. Naik Lakavath in recognition of his exceptional work in the field of social welfare. As a visionary leader, Dr. Naik Lakavath has dedicated his life to uplifting the underprivileged and making a positive impact on society. Through the Peter Naik Charitable Trust, he has spearheaded numerous initiatives that have transformed the lives of countless individuals. His unwavering commitment to social work has earned him the admiration and respect of both his peers and the communities he serves. The Kamal Ratna Puraskar 2024 Award is a testament to Dr. Naik Lakavath's unwavering dedication and selfless service. This prestigious honor not only recognizes his outstanding achievements but also serves as an inspiration to others to follow in his footsteps. Dr. Naik Lakavath's tireless efforts in the realm of social work have undoubtedly made a significant difference in the lives of those in need, and his recognition with this esteemed award is a well-deserved testament to his exceptional contributions.

Chandrasekhar KN, Award Commitee — KAMAL RATNA PURASKAR 2024 — John Thomas, Chairman

+91 9400412349 | info@veyilfoundation.com | #52/01/13
+91 9400712349 | www.veyilfoundation.com | Bengaluru KA 560088

కార్యక్రమాలు ఆయనకు మంచిపేరును తెచ్చిపెట్టాయి. తిరుగులేని అంకితభావం అనేకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సామాజిక పని పట్ల నిబద్ధత అతనికి అతని తోటివారి మరియు వారి ఇద్దరి ప్రశంసలు మరియు గౌరవాన్ని సంపాదించిపెట్టింది. అతను సేవ చేసే సంఘాలు. కమల్ రత్న పురస్కార్ 2024 అవార్డు డా నాయక్ కు నిదర్శనం లకావత్ యొక్క అచంచలమైన అంకితభావం మరియు నిస్వార్థ సేవ ఈ ప్రతిష్టాత్మక గౌరవం గుర్తించడమే కాదు, అతని అత్యుత్తమ విజయాలు అతని అడుగుజాడల్లో అనుసరించడానికి ఇతరులకు ప్రేరణగా కూడా పనిచేస్తాయి. సామాజిక కార్యరంగంలో



డాక్టర్ నాయక్ లకావత్ యొక్క అవిశ్రాంత కృషి నిస్సందేహంగా గణనీయమైన కృషి చేసింది. అవసరమైన వారి జీవితాలలో తేడా, మరియు ఈ గౌరవ అవార్డుతో అతని గుర్తింపు సమాజంలో బాగా అతని అసాధారణమైన రచనలకు తగిన నిదర్శనం. అని కమల్ కమిటీ మరియు థామస్ ప్రశంసపత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, నాకు ఉన్నా సామాజిక స్పృహను గుర్తించి అవార్డు ప్రశంసపత్రం అందించినందుకు వెయిల్ ఫౌండేషన్ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సామాజిక సేవలో ఇది నాలుగోవ అవార్డు కావడం వలన మాకు చాలా గర్వంగా ఉందని స్థానికులు ఆనందోత్సవాన్ని వ్యక్త పరుస్తూ, డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రిటిష్ వారి బానిసత్వం నుండి విముక్తి కోసం పోరాటం చేసింది భగత్ సింగ్

భగత్ సింగ్ ఆయన పేరు వింటే భారతీయులందరీ హృదయాలు ఉత్తేజితం అవుతాయి. బ్రిటిష్ వారి బానిసత్వం నుండి భారత విముక్తికై 23 సంవత్సరాల వయస్సులోనే ఉరికంబాన్ని ఎక్కి దేశం కోసం స్వేచ్ఛ కోసం తన యవ్వన కాలాన్ని జీవితాన్నీ పణంగా పెట్టిన వీర యోధుడు. ఒక మామూలు రైతు కుటుంబం లో 1907 సెప్టెంబర్ 28 పంజాబ్ రాష్ట్రం బంగా గ్రామం లో జన్మించాడు. 1931 మార్చ్ 23 న లాహోర్ జైల్లో విప్లవం వర్ధిల్లాలి, స్వాతంత్ర్యం కావాలంటూ ఉరికొయ్యలను ముద్దాడుతూ తన ప్రాణాలను అర్పించాడు. యువతలో విప్లవ స్ఫూర్తిని నింపేందుకు 1920లో నవ జవాన్ భారత సభ (యువకుల సెమీ మిలటరీ) సంస్థ ను స్థాపించారు. సోషలిస్టు దేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి స్వేచ్చను సాధించడం ఈ సంస్థ ఉద్దేశం. సుఖ్ దేవ్ చంద్ర శేఖర్ ఆజాద్ బికే దత్ వంటి తీవ్ర వాదులతో కలిసి పని చేశారు. 1919 జలియన్ వాలా బాగ్ ఊచ కోత జరుగుతున్నపుడు అతనికి 12ఏళ్లు. 13 సంవత్సరాల వయస్సులోనే రాజకీయాల్లోకి దూకాడు. దేశానికి పట్టుగొమ్మలు మీరే నిద్రిస్తున్న సింహల్లార లేవండి నిజమైన శక్తి మీరే అంటూ యువతను ఉత్తేజపరిచిన ధీరోత్తారుడు భగత్ సింగ్. అది 1928 సైమన్ కమీషన్ రాకను నిరసిస్తూ లాలా లజపతి రాయ్ నాయకత్వం లో శాంతి యుత నిరసన జరుగుతుండగా జేమ్స్ స్కాట్ అనే యువ పోలీస్ అధికారి విచక్షణా రహితంగా నిరసన కారులపై లాఠీ ఛార్జ్ చేయడం తో అందులో లాలలాజపతి రాయ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీనికి ప్రతీకారంగ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్,చంద్ర శేఖర్ ఆజాద్ లతో కలిసి 1928 డిసెంబర్ లాహోర్ లో పోలీస్ స్టేషన్ దగ్గర జాన్ సాండర్స్ అనే యువ పోలీస్ అధికారిని చూసి అతనే జేమ్స్ స్కాట్ అనుకొనీ పొరపాటున బుల్లెట్టు దింపి కాల్చారు. ఈ నేపథ్యంలో భగత్ సింగ్ రాజ్ గురు లు 5నెలల పాటు తప్పించుకు న్నారు. అదే తరుణంలో బ్రిటీష్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాల మీద ప్రజల దృష్టిని మరల్చడానికి పార్ల మెంటు సెంట్రల్ హాల్ పై అనుచరుడు బటుకేశ్వర్ దత్ తో కలిసి బాంబులు పేల్చారు. ప్రజల గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి ప్రజా గొంతు వినిపించేందుకు ఆ పని చేశానని చెప్పుతూ ఆ సమయంలో లో పారి పోకుండా అక్కడే నిలబడి పోలీసులకు ధైర్యం గా లొంగిపోయాడు. సాండర్స్ హత్య వ్యూహ రచన లో భాగమైన సుఖ్ దేవ్ రాజ్ గురు లకు కోర్టు ఉరి శిక్ష వేయాలని నిర్ణయించింది. అది తెలిసిన మరుక్షణం దేశం అంతా ధర్నాలు, మహా సభ లు దేవుని ప్రార్థనలు.. జరుగుతున్నాయి. లండన్ ప్రీవి కౌన్సిల్ క్షమా బిక్షను తిరస్కరించడం తో ఉరి శిక్ష విధించబడింది . ఉరిశిక్షకు ముందు భగత్ సింగ్ తో తన తల్లి నీ వంటి బిడ్డను కన్నందుకు గర్వపడుతున్నాను రా మరణం ఎవరి కైన తప్పదు కానీ ప్రపంచం మొత్తం నీ త్యాగాన్ని గుర్తు పెట్టుకుంటుంది అని. చిరునవ్వుతో ఊరికంబాన్ని స్వీకరిస్తూ "ఇంక్విలాబ్ జిందాబాద్ "విప్లవం వర్ధిల్లాలి " అంటూ ఉరి కొయ్యలను ముద్దాడుతూ ముగ్గురు విప్లవ వీరులు చిరస్మరణీయ వీరులు గా యావత్ భారతీయులందరి హృదయాల్లో నిలిచిపోయారు. ఇలాంటి గొప్ప వీరుల్ని కన్న భూమి మనది మనం చదివే చదువులు దోపిడీ లేని సమాజాన్ని, కూడు, గూడు, గుడ్డ అందించే నూతన భారతాన్ని నిర్మించి పేదొల్ల కన్నీళ్లు తుడిచే విధంగా ఉండాలని భగత్ సింగ్ అన్నారు. కానీ మన నేటి యువత పరీక్షల్లో ఫెయిల్ అయ్యాను అని మార్కులు రాలేదని



కృంగి పోతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రేమించ లేదని, ప్రేమిస్తావా లేదంటూ ఉన్మాదానికి కి పాల్పడుతున్నారు. భగత్ సింగ్ చెప్పిన మాట పరాజయాలకు తలవంచి ఆగిపోతే మనం ప్రయాణించే మార్గం మూసుకుపోతుంది. దారిలో అడ్డంకులను తొలగించడానికి వేసే ముందడుకు బదులు మనమే ఇతరులకు అడ్డంకిగా గ మారతాం. ఒక నాడు భగత్ సింగ్ తన స్నేహితునితో ప్రేమ గురించి చెప్తూ.. ప్రేమ మనిషిని ఉన్నతీకరిస్తుందే తప్ప దిగజార్చదని ప్రేమ జంతు ప్రవృత్తిని కలిగి ఉండరాదని అన్నారు. మన యువత చిన్న చిన్న విషయాలకు, పరాజయలకు, కృంగియి ఆత్మ హత్యలు చేసుకొని మనని కన్న కుటుంబానికి కన్నీటి శోకాన్ని మిగల్చరాదు. ఆత్మ హత్యలు చేసుకోవడం పిరికి పందల చర్య అన్న భగత్ సింగ్ మాటలను గుర్తు చేసుకోవాలి. "నిద్రిస్తున్న సింహల్లారా లేవండి దేశానికి పట్టుగొమ్మలు మీరే నిజమైన శక్తి మీరే" అన్న భగత్ సింగ్ మాటలను మరోసారి గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తిగా ముందుకెళ్ళ వలసిన అవసరం ముంది.

ముండల విలాస్
– వ్యక్తిత్వ వికాస శిక్షకులు (మోటివేషనల్ ట్రైనర్) అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నిర్మల్

# ఘనంగా సరస్వతీ శిశు మందిర్ పాఠశాల వార్షికోత్సవం

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 43వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంసృతిక ప్రదర్శనలు యోగా,యోగ్ చాప్,చెక్క భజన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమాలు నిర్వహించి అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ.. శిశుమందిరాలలో సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలు ఆలవడుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా హిందువాహిని మహిళా రక్షణ విభాగం రాష్ట్ర ప్రముఖ ఆర్యన్ మహరాజ్, రాష్ట్ర అధ్యాపక సంఘం కార్యదర్శి బలరాం జాదవ్, విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు





భజరంగ్ లాల్ అగర్వాల్ , జిల్లా కార్యదర్శి చేదల రాజేష్, విభాగ్ కార్యదర్శి కట్టా నాగాచారి గారు, శిక్షణ ప్రముఖ వేణుమాధవ్ తదితరులు హాజరయ్యారు.

# ఆ ఆలోచనైతే ఉంది..



సాయిపల్లవి నిజంగా టిపికల్ సౌతిండియన్. తను అందరిలాంటి ఆడపిల్ల కాదు. ఆమెలోని ఆత్మవిశ్వాసం.. ఆత్మగౌరవం.. నిజాయితీ.. ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. సాటి తారలతో నిలబడితే ధృవతారగా మెరిసిపోతుంటుంది తను. అందుకే ఆమెకు అంతమంది అభిమానులు. 'గార్గి' తర్వాత సినిమాలకు విరామం ఇచ్చి, దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చిన ఈ బంగారుబొమ్మ.. ఇప్పుడిప్పుడే నిదానంగా మళ్లీ సినిమాలకు సైన్ చేస్తున్నది. తెలుగులో నాగచైతన్య 'తండేల్', తమిళంలో శివకార్తికేయన్ సినిమా ఇప్పటికే ఓకే చేసింది. అమీర్‌ఖాన్ కొడుకు హీరోగా రూపొందుతోన్న సినిమా ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయనున్నది. ఇక నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న 'రామాయణం'లో సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా మళ్లీ సాయిపల్లవి బిజీబిజీ అయిపోయింది. ఇక అసలు విషయానికొస్తే.. నటిగా ఇప్పటికే అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పించిన సాయిపల్లవి, త్వరలో మెగా ఫోన్ పట్టనుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమే తెలిపింది. 'నాకు డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. దానికోసం నా అభిరుచికీ, ఆలోచనకూ తగ్గట్టు ఓ కథ కూడా రాసుకుంటున్నాను. ప్రస్తుతం అది ఆలోచన మాత్రమే. మరి నా కథకు నిర్మాతలెవరో నాకే తెలియదు. నాకు తెలిశాక మీకు చెబుతా' అంటూ అందంగా నవ్వేసింది సాయిపల్లవి శంతామరై.

# కల్కి మరోసారి వాయిదా?



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'కల్కి 2898 ఏడీ' వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 09న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. తాజాగా మూవీని వాయిదా వేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తుంది. మే 09 న ఈ సినిమా విడుదల కానుంది అని ప్రకటించిన అనంతరం తెలంగాణ లోక్ సభతో పాటు ఆంధ్రప్రదేశ్ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడింది. దీంతో ఎలక్షన్ ఎఫెక్ట్ ఈ సినిమా పడునున్నట్లు సమాచారం. అలాగే ఈ చిత్ర సీజీ వర్క్స్ కూడా ఇంకా పూర్తి కాలేదని టాక్ కాగా దీనిపై వైజయంతి మూవీస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాకు మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశా పటానీ, పశుపతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది.

# 'పుష్ప 2'లో సమంత అతిథి పాత్ర?



టాలీవుడ్ సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటి పుష్ప.. ది రూల్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వస్తున్న ఈ సినిమాను సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. రష్మిక మందనా హీరోయిన్‌గా నటిస్తుంది. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ పుష్ప.. ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాకు ఒక సాలిడ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో స్టార్ నటి సమంతా అతిథి పాత్రలో మెరవనున్నట్లు సమాచారం. ఇప్పటికే మొదటి పార్టులో సమంతా స్పెషల్ సాంగ్‌తో కుర్రకారును ఉర్రుతలుగించిన విషయం తెలిసిందే. తాజాగా సెకండ్ పార్ట్ లో కూడా సమంత ఉంటుంది అని తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ అంటున్నారు నెటిజన్లు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించేశారు మేకర్స్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తోంది.

# గోపీచంద్‌తో సినిమా చేయబోతున్న 'రాధేశ్యామ్ దర్శకుడు.?



టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.

# పెళ్లయ్యాక సినిమాలకు దూరం



బ్యాక్‌గ్రౌండ్ ఉంటే సినిమా ఎంట్రీ పెద్ద కష్టమే కాదు. ప్రతిభ ఉంటే వారిని ఆపడం ఎవరితరమూ కాదు. అందుకు శ్రీదేవి విజయ్‌కుమార్ ప్రత్యక్ష ఉదాహరణ. తన పేరెంట్స్ మంజుల-విజయ్ కుమార్‌ల నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని వెండితెరపై అడుగుపెట్టింది. బాలనటిగా తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేసింది. 2002లో ఈశ్వర్ మూవీతో పదిహేనేళ్ల వయసుకే హీరోయిన్‌గా మారింది. నిన్నే ఇష్టపడ్డాను, నిరీక్షణ, పెళ్లికాని ప్రసాద్.. ఇలా పలు చిత్రాల్లో నటించింది. ఏడాదికి ఒకటీరెండు సినిమాలు చేసే ఈ బ్యూటీ 2009లో రాహుల్‌ను పెళ్లాడాక సినిమాలు తగ్గించేసింది. 2011లో వీర అనే సినిమా చేసిన ఐదేళ్లకు ఓ కన్నడ చిత్రంలో కనిపించింది. అదే ఆమె చివరి చిత్రం. తాజాగా సినిమాలకు దూరంగా ఉండటంపై శ్రీదేవి స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. 'పెళ్లయ్యాక సినిమాలు చేయొద్దని ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నా భర్త అయితే మూవీస్ చేయమని ప్రోత్సహించాడు. టాలెంట్ ఉంది, ఇష్టం ఉంది.. మరెందుకు చేయట్లేదని అడిగేవారు. కానీ పెళ్లి తర్వాత కొత్త లైఫ్ స్టార్ట్ చేయడంతో దానికి అలవాటు పడటానికి కాస్త సమయం పట్టింది. ఐదేళ్ల వయసులోనే సినిమాల్లోకి వచ్చిన నేను దానికి దూరంగా ఉండాలని ఎన్నడూ అనుకోలేదు. పెళ్లయిన తర్వాత అనుకోకుండానే గ్యాప్ వచ్చింది. కానీ తర్వాత ఏదో ఒక షో ద్వారా ఇండస్ట్రీలోనే ఉంటున్నాను' అని శ్రీదేవి చెప్పుకొచ్చింది.


Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com